# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 144, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -05 - ఆగష్టు - 2025


## నిజమైన భారతీయులు ఇలా చేయరు

### రాహుల్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



భారత సైన్యం గురించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం

2 వేల కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని మీరు (రాహుల్)ఎలా చెబుతున్నారు

భారత్ భూభాగాన్ని చైనా ఆక్రమించిందనే విషయం మీకెలా తెలుసని ప్రశ్నించింది

2లో

### రాష్ట్రపతి, ప్రధాని మోదీలను

## కలిసిన అశోక్ గజపతిరాజు

గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీకి వెళ్లిన అశోక్ గజపతిరాజు

తొలుత రాష్ట్రపతి భవన్ కు వెళ్లిన అశోక్ గజపతిరాజు

పార్లమెంటులో మోదీ, అమిత్ షాలతో భేటీ





## నేను ప్రారంభించిన ఉద్యమానికి ఆయన అండగా నిలిచారు

- శిబు సోరెన్ మృతి పట్ల కేసీఆర్ విచారం

- ప్రాంతీయ అస్తిత్వ రాజకీయాలకు తీరని లోటు అని వ్యాఖ్య

- 2022లో ఆయన ఆశీస్సులు తీసుకున్నానని వెల్లడి

# పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష

2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం

ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి

ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం

ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం




అమరావతి: పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా మిగతా..2లో




ఇప్పటికి 25వ సారి ఇదే వాదనను పునరుద్ఘాటించిన అమెరికా అధ్యక్షుడు

వాణిజ్యం నిలిపేస్తానని బెదిరించడంతోనే ఇరు దేశాలు వెనక్కి తగ్గాయన్న ట్రంప్

ట్రంప్ వాదనలను తీవ్రంగా ఖండించిన భారత అధికారులు

అమెరికా జోక్యం లేదని, ద్వైపాక్షిక చర్చలతోనే సమస్య పరిష్కారమైందని భారత్ స్పష్టీకరణ

ఐరాసలోనూ ట్రంప్ వాదనకు మద్దతు పలికిన అమెరికా ప్రతినిధి

అమెరికా : భారత్, పాకిస్థాన్ మధ్య జరగాల్సిన ఓ పెద్ద యుద్ధాన్ని తానే ఆపానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యపరమైన ఒత్తిడి తీసుకురావడం ద్వారానే ఇది సాధ్యమైందని ఆయన చెప్పుకొచ్చారు. మిగతా..2లో

### కాళేశ్వరం అక్రమాలకు కేసీఆరే

## ప్రత్యక్ష బాధ్యుడని నిర్ధారణ

కాళేశ్వరం అవకతవకలకు కేసీఆరే ప్రత్యక్ష బాధ్యుడు: తేల్చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్

ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన జస్టిస్ ఘోష్ కమిషన్



మాజీ మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీర్ల ప్రమేయంపై స్పష్టత

ఎల్-టీ సహా కాంట్రాక్టు సంస్థలకూ బాధ్యతల ఖరారు

నివేదిక సారాంశంపై తెలంగాణ కేబినెట్‌లో చర్చకు రంగం సిద్ధం

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం సృష్టించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన భారీ అవకతవకలకు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యక్షంగా, పరోక్షంగా పూర్తి బాధ్యత వహించాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో తేల్చిచెప్పింది. ప్రాజెక్టు మిగతా..2లో




## కాళేశ్వరం ప్రాజెక్టుపై అప్పులు... తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన

కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేస్తే అప్పులపై వడ్డీని తగ్గించే అంశం పరిశీలిస్తామని హామీ

ప్రాజెక్టు రుణాల పునర్వ్యవస్థీకరణ కోసం తెలంగాణ నుంచి వినతులు వచ్చాయన్న కేంద్రం

# కర్ణాటకలో కాంగ్రెస్ కలహాలు..

సిద్ధరామయ్యతో విభేదాలను మరోమారు బయటపెట్టిన డీకే

అధికార భాగస్వామ్యంపై సిద్దూను పరోక్షంగా టార్గెట్ చేసిన కాంగ్రెస్ నేత

అందరూ సోనియాగాంధీలా ఉండలేరని వ్యాఖ్య



కర్ణాటక : కర్ణాటక రాజకీయాల్లో మరోసారి వేడి రాజుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో తనకున్న విభేదాలను ఆ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్ బహిరంగంగా బయటపెట్టారు. సీఎం పదవిపై సంచలన వ్యాఖ్యలు చేసి, అధికార భాగస్వామ్యంపై పరోక్షంగా సిద్ధరామయ్యను టార్గెట్ చేశారు. ఢిల్లీలో ఏఐసీసీ ఆధ్వర్యంలో జరిగిన 'రాజ్యాంగ సవాళు' అనే కార్యక్రమంలో డీకే శివకుమార్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మిగతా..2లో

# అరెస్ట్ చేయొచ్చు నెక్స్ట్ జరగాల్సిందిదే..!!

"అది కాళేశ్వరం కమిషన్ కాదు కాంగ్రెస్ కమిషన్

కాళేశ్వరం నివేదికపై స్పందించిన కేసీఆర్

ఆ కమిషన్ నివేదిక ఊహించిందే. ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదు




కొంతమంది బిఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయవచ్చు.. అంతమాత్రాన భయపడవద్దు.



హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే సీ ఆ ర్ సం చ ల న వ్యాఖ్యలు చేసారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నివేదిక పైన ప్రస్తుతం జరుగుతున్న మంత్రివర్గ సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఉత్కంఠ




### యెమెన్ తీరంలో

## ఘోర విషాదం..

### 68 మంది జలసమాధి

- యెమెన్ తీరంలో వలసదారులతో వెళ్తున్న పడవ బోల్తా

- ఘటనలో 68 మంది మృతి, మరో 74 మంది గల్లంతు

- మృతులంతా ఇథియోపియా దేశస్థులుగా గుర్తింపు

- విషయాన్ని ధ్రువీకరించిన ఐక్యరాజ్యసమితి వలసల సంస్థ

- ప్రాణాలతో బయటపడిన 12 మందిని కాపాడిన అధికారులు

## రేవంత్ ప్రభుత్వం బీజేపీపై నెపం నెట్టి తప్పించుకోవాలనుకుంటోంది

### నిరాహారదీక్ష సందర్భంగా కవిత

బీసీ రిజర్వేషన్ల కోసం నిరాహారదీక్షను ప్రారంభించిన కవిత

ముస్లింలను మినహాయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్

ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో బిల్లు పెట్టాలన్న కవిత



హైదరాబాద్: రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తాజాగా మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణలో సగ భాగం బీసీలు ఉన్నారని...మిగతా..2లో

## ఘనంగా అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవ వేడుక



ఏలూరు.. జిల్లాప్రతిని ది-ప్రసాద్ (శుభోదయం న్యూస్): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో, అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవ వేడుకలు 04,ఆగష్టు, 2025 వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆధునిక ప్రపంచంలో వాణిజ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆర్థిక అభివృద్ధికి వాణిజ్యమే వెన్నెముక అని, ఈ రంగంలో అనేక ఉద్యోగావకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. వాణిజ్య విభాగ అధిపతి రాజాబాబు "డిజిటల్ కామర్స్" పై ఆసక్తికరమైన ఉపన్యాసం ఇచ్చారు. ఇ-కామర్స్ మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు వ్యాపార పద్ధతులను ఎలా మారుస్తున్నాయో, పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలను ఎలా కల్పిస్తున్నాయో ఆయన వివరించారు, శ్రీ కే.శాంతిబాబు వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు "అంతర్జాతీయ వాణిజ్యం" గురించి తెలియజేస్తూ, ప్రపంచ వాణిజ్య విధానాలు స్థానిక ఆర్థిక వ్యవస్థలపై ఎలా ప్రభావం చూపుతాయో విశ్లేషించారు. ఈ కార్యక్రమానికి పి. అచ్చి బాబు, డి.శంకర్ పోలయ, డా. సయ్యద్ మీర్ హసీం మరియు బి. శ్రీనివాసరావు కూడా హాజరై, తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకుని వారిలో స్ఫూర్తిని నింపారు.అంతర్జాతీయ వాణిజ్య దినోత్సవ వేడుకలు అత్యంత విజ్ఞానదాయకంగా, స్ఫూర్తిదాయకంగా సాగాయి. వాణిజ్య విద్య యొక్క ప్రాధాన్యతను, ప్రపంచ వ్యాపార రంగంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను ఇది సన్నద్ధం చేసింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేయడం జరిగింది.

## అంగన్వాడి వర్కర్లు పనిచేయని ఫోన్లు అందజేత



ఏలూరు, జిల్లాప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్): ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద చింతలపూడి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అందరూ ఇన్చార్జి సిడిపిఓ కి పనిచేయని ఫోన్ లు అన్ని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు టి. మాణిక్యం, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సరోజినీ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పోషణ ట్రాకర్, బాల సంజీవని, యాప్ అమలకు ఫోను సపోర్ట్ చేయడం లేదని లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్ ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధనను అమలు చేయటానికి అంగన్వాడీ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని, సరుకులు అన్నీ ఒకసారి గా రావడం లేదని, నెట్ సిగ్నల్ లేకపోవడం వలన, సర్వర్లు పని చేయకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నామని, కావున అన్ని యాప్లు కలిపి ఒక యాప్ గా మార్పు చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్, ఇన్, అవుటు రద్దు చేయాలని, సెంటర్ నిర్వహణకు ట్యాబ్లు, 5,జి నెట్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి సరళ దేవి, నాయకత్వంలో సెక్టార్ నాయకులు, వర్కర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై పరిష్కారం కోరుతూ
## ఏపీడబ్ల్యుజేఈ ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా..



ఏలూరు, జిల్లాప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): జర్నలిస్టు డిమాండ్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏలూరు జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ డి జబీర్, వైవీహరీష్ ఆధ్వర్యంలో జర్నలిస్టు సోదరులు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ ఏలూరు వారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మీ సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కే సోమశేఖర్, సీనియర్ నాయకులు ఎస్ కే బాజ్జి, మిల్టన్ ప్రతాప్, జర్నలిస్టులు జయరాం,సజ్జి, సిహెచ్ ప్రతావ్,నాగేశ్వరరావు ఎస్.కె అఖిల్, శరత్ బాబు, కళ్యాణ్, సత్యనారాయణ,శ్రీనివాస్,సతీష్, సిహెచ్ శ్రీనివాస్,సన్నీ, మౌనిక, నవీన్, కే ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల పట్టణంలో తల్లి పాల వారోత్సవం



పిడుగురాళ్ళ, టౌన్ రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): తల్లిపాల వారోత్సవాల భాగంగా సోమవారం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని లెనిన్ నగర అంగన్వాడీ సెంటర్ లో తల్లి పాల ప్రాముఖ్యత గురించి సంబంధిత సూపర్వైజర్ మణి ఏరియాలోని గర్భిణీ లకు, బాలింతలకు, కాబోయే తల్లులకు తల్లిపాల గురించి వివరించారు. తీసుకోవాల్సిన ఆరోగ్యం గురించి కూడా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మావతి మారుతీనగర్ టీచర్ శ్రీదేవి గాంధీనగరం టీచర్ ఆనంద కుమారి, జోష్ బీ అంగన్వాడీ టీచర్ సరళ కుమారి ఇంకా పలువురు అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చెరుకూరి వారి భూ దందాపై


### అధికారులకు పిర్యాదు చేసినవైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి...



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలంలో టిడిపికి చెందిన రంగసముద్రం చెరువు ఆయకట్టు చైర్మన్ చెరుకూరి వీర చంద్రాయుడు భూ ఆక్రమణలు బయటపెట్టిన వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి...100 కోట్ల రూపాయలు విలువచేసే భూ అక్రమాలపై ఆధారాలతో సహా బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ కు వినతి పత్రం అందజేసారు. చెరువులు, పంట కాలువలు ఆక్రమించి కోట్ల రూపాయల భూ ఆక్రమణ..ఆక్రమించుకున్న భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలంటూ వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ డిమాండ్. త్వరలో చెరుకూరి వారి మరో 500 ఎకరాల భూ ఆక్రమణల పై ఆధారాలతో సహా బయటపెడతానని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి..తెలిపారు.



## శ్రీ సీతారామ స్వామి వారి విగ్రహం ప్రతిష్టలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కోటపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలంబోట్లగూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని పాబోలువారిపల్లి గ్రామంలో శ్రీ సీతారామ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కోటపాటి జనార్ధనరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది . అనంతరం గ్రామస్తులు ఆయనను శాలువ మరియు పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీ కోటపాటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, నెలకుర్తి మహేశ్వరరావు,ఆలయ నిర్వాహకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల చలో కలెక్టరేట్ ధర్నా

### భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తాం

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్




ఏలూరు, జిల్లాప్రతినిధి - ప్రసాద్(శుభోదయం న్యూస్): ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించాలని, అండర్ పాస్ బ్రిడ్జిలు, ఉచిత బోర్లు వంటి రైతులు,ప్రజల సమస్యలు పరిష్కరించాలని, భూములు కోల్పోతున్న రైతులకు ఆర్బిటేషన్ల ద్వారా ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని,2013 భూ సేకరణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసత పోరాట కమిటీ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల చలో కలెక్టరేట్ ధర్నా నిర్వహించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ముందు కదం తొక్కారు. రైతులు కలెక్టరేట్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించుగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. రైతుల పట్ల చిన్నచూపు తగదంటూ పోలీసులపై మండిపడ్డారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే లో రైతులు పచ్చటి సారవంతమైన భూములను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రైవేట్ మార్కెట్ విలువకు రైతుకు ఇచ్చిన పరిహారానికి సంబంధం లేదన్నారు. గతంలో ఆర్బిటేషన్ల ద్వారా తగు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పరిహారం పెంచలేదన్నారు. హైవే నిర్మాణం పూర్తి కావస్తున్నదని, జిల్లాలో చింతలపూడి, టీ నర్సాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాలు, తూర్పుగోదావరి జిల్లాలో గోపాలపురం,దేవరపల్లి మండలాల గుండా దాదాపు 31 గ్రామాలు మీదుగా హైవే నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ లేదని చెప్పడం అన్యాయమన్నారు. రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద చెట్లు పెంచుతారని, వాటి బాగోగులకు అటు ఇటు మట్టి రోడ్డు ఉంటుందని, దాన్ని గ్రావెల్ రోడ్డు గా మార్చి రైతులకు ఉపయోగకరంగా తీసుకువస్తామని గతంలో హామీ అమలు కాలేదని చెప్పారు. అయితే ప్రస్తుతం మట్టి రోడ్డు కూడా రైతులకు అందుబాటులో లేదన్నారు. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడంతో చాలాచోట్ల రైతుల తమ పొలాలకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయన్నారు.పుంత రోడ్లు చాలా చోట్ల క్లోజ్ అయ్యాయన్నారు.కొన్ని గ్రామాల ప్రజలకు గ్రామాల మధ్య రహదారులు మూసుకుపోయాయని వివరించారు.దీని వలన రైతులు, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అన్ని గ్రామాలకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు.ఆర్బిట్రేషన్ల ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం పెంచి న్యాయం చేయాలని, భూసేకరణ వలన రైతులే కాకుండా కౌలు రైతులు, కూలీలు, చేతివృత్తిదారులు కూడా నష్టపోతున్నారని,2013 భూ సేకరణ చట్ట ప్రకారం వీరికి న్యాయం చేయాలని కోరారు. ఆర్బిరిటేషన్ల ద్వారా భూములు కోల్పోతున్న రైతులకు తగిలి పరిహారం అందించి ఆదుకోవాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు దేవరపల్లి సత్యనారాయణ, వామిశెట్టి హరిబాబు,కె. నాగేశ్వరరావు, శీలం రామచంద్రరావు, కొట్టు కనక నరసింహారావు, వందనపు సాయిబాబా, గోలి నర్సిరెడ్డి, కంచర్ల శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ 2022లో మన జిల్లా కలెక్టరేట్ లో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ గారి సమక్షంలో సమావేశం జరిపి అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. తగినంత ఎత్తులో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం, ఉచిత బోర్లు, విద్యుత్తు లైన్లు, ఉద్యాన వ్యాపార పంటలు కోల్పోయిన వారికి తగిన పరిహారం వంటి అనేక హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలు నెరవేరలేదన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులకు మరియు హైవే నిర్మాణం వలన వస్తున్న సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం వంటి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ భూ నిర్వాసిత రైతుల ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు.

జిల్లా కలెక్టర్ వినతిపత్రం.. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రైతులతో చర్చలు ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి సమస్యలతో కూడా వినతిపత్రం అందజేశారు. ఆమె సానుకూలంగా స్పందించి సమస్యలపై రైతులతో చర్చించారు. గ్రామాల వారీగా సమావేశాలు జరిపి భూ నిర్వాసిత రైతుల సమస్యలు అధ్యయనం చేసి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు గోలి సత్తిరెడ్డి, మందలపు నాగలింగం, కేవీవీ సత్యనారాయణ, ఐ. ప్రదీప్ రాజు, అందుగుల మోహన రావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోన శ్రీనివాసరావు, బొడ్డు రాంబాబు, లావేటి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి వచ్చినా కబ్జాదారుల హవ్వనే నేడు నడుస్తోంది

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్ ): 2025 ఆగస్టు 4వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు, బద్వేలు స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కాశి నాయన మండలం వరికుంట్ల, నాయన పల్లె, ఆకుల నారాయణపల్లె, సావిశెట్టిపల్లె, అక్కింగుండ్ల, ఇటుకలపాడు, కేశనాయన పల్లె కొట్టాలు గ్రామాల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద రైతులు 750 మందికి సొంత భూములు లేవని తెలిపారు. ఇప్పటికే 200 మందికి పైగా సాగు చేసుకుంటున్న భూమి నుండి గత ప్రభుత్వం అధికార పలుకుబడి కలిగిన కొద్దిమంది పెద్దలు, పేదలను తరిమేసి ఆక్రమించుకొని అవినీతి అధికారులతో రికార్డులలో ఎక్కించుకున్నారని వారి బాధితులందరూ ఈరోజు ధర్నాలో పాల్గొన్నారు. వీరి ధర్నాకి సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ సంపూర్ణ మద్దతు తెలియజెసి మాట్లాడుతూ... గత రెండు వందల సంవత్సరాలుగా గ్రామాల చరిత్ర ఉందని, ఈ గ్రామాల నిరుపేదలు సొంత భూమి లేక, కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని, కరువులు వచ్చినప్పుడు వలసలు పోయి ఆరు నెలలు దూర ప్రాంతాలలో పనులు చేసుకుటూ జీవిస్తున్నారని గుర్తు చేశారు. వీరి గ్రామాల రెవెన్యూ ల్యాండ్ ను ఆయా గ్రామాల్లోని ధనిక ఆధిపత్య వర్గాలకు చెందిన భూ బకాసురులు, పక్క జిల్లాల లోని రాజకీయ పలుకుబడి జరిగిన వాళ్లు, తెలంగాణ రాష్ట్రాల వాళ్లు వచ్చి అధికారుల అవినీతిని ఆసరా చేసుకొని 3,500 ఎకరాల భూముల్లో ఒక్కొక్కరు 50 ఎకరాలు, 100 ఎకరాలు, 200 ఎకరాలు, 300 ఎకరాల వరకు రికార్డు ట్యాంపరింగ్ చేసి ఫామ్ హౌస్లు నిర్మించుకొని, చట్ట విరుద్ధంగా అనుభవించుకుంటున్నారని ఆరోపించారు. అడవి జంతువులను పట్టుకొని డిన్నర్లు చేసుకుంటున్నట్లు పలుమార్లు పత్రికల్లో ప్రధాన శీర్షికలుగా రాసినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ భూమిలో కొంత భాగం టిడిపి ప్రభుత్వం రద్దు చేసిందని ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. చేయాల్సింది ఇంకా చాలా ఉందని అది చేసినప్పుడే సంపూర్ణ విశ్వాసం ప్రభుత్వానికి వస్తుందని హితవు పలికారు. స్థానిక భూమిలేని పేద ప్రజలందరికీ పంచుతామని ప్రతిపక్షంలోని నాటి టిడిపి ప్రభుత్వం ఎన్నికల ముందు వాగ్దానం చేసిందని, ప్రజలు నమ్మి టిడిపికి ఓట్లు వేసి, వేపించారని, ఇప్పుడు ఆ భూములను రిజర్వ్ ఫారెస్టు అప్పగిస్తామనడం అన్యాయమని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పేదలకు భూమి ఇస్తామని గతంలో వాగ్దానం చేశారని గుర్తు చేశారు. స్థానిక భూమి లేని నిరుపేదలకే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. టిడిపి ప్రభుత్వం రావడానికి పోరాడిన ప్రజలకు మేలు చేయకుండా, స్థానిక అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ దాటవేయటం, టిడిపి పెద్ద నాయకులు చూసి చూడనట్టు తల తిప్పుకోవడం, పౌర ప్రజా సమాజం వ్యతిరేకత గతంలో వైసీపీ ఎదుర్కొన్నట్లే, భవిష్యత్తులో టిడిపి ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. గత 12 సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్లో ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూములు భూకబ్జాదారులు, గ్రామీణ ధనిక ఆధిపత్య వర్గాల చేతుల్లోకి పోకముందే పేదలకు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్ మాట్లాడుతూ... అక్రమంగా అనర్హులైన భూకబ్జాదారులు పేదలు దున్నుకుంటున్న, భూములను లాక్కుంటున్నారని, గత ప్రభుత్వంలో తిరగబడిన దళితులపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించారని, ప్రభుత్వం మారితే మాకు న్యాయం జరుగుతుంది, మేము దున్నుతున్న భూములు మాకే వస్తాయి




అని ఆశపడ్డ దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లకుండా వారికి భూములు పంపిణీ చేయాలని, అరికట్టాలని, కబ్జాదారులకు కొమ్ముగాస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ భూములు రిజర్వ్ ఫారెస్టు ఇవ్వకూడదని, అలా ఇస్తే పేదలకు అన్యాయం జరుగుతుందని వారు తెలిపారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం కాశీనాయన మండలం కార్యదర్శి ఎం.పోలయ్య, వరికుంట్ల బాబు, సుబ్బారావు, నాయన పల్లె లక్ష్మయ్య, కే.ఎన్.కొట్టాల కిరణ్, నాయన పల్లె లక్ష్మయ్య, ఆకుల నారాయణ పల్లె పెద్దన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటరమణ, 200 మంది భూ బాధితులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మానిఫెస్టో- గుర్తుకు తెచ్చే కార్యక్రమం

### ప్రజలకు వివరిస్తున్న పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈరోజు పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల పంచాయితీ బుచ్చంపల్లి గ్రామంలో మరియు ముసలిరెడ్డిపల్లి(పంచాయతీ) ముసలిడిపల్లి గ్రామంలో వైసిపి సీనియర్ నాయకులు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మరియు కవలకుంట్ల మాజీ సర్పంచ్ అడ్వకేట్ ప్రభాకర్ మండల ఉపాధ్యక్షులు చెన్ను రాజశేఖర్. జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు.రాజీవ్ భాషా. మాజీ సర్పంచ్ డాక్టర్ మాబు. నారాయణ. పీరయ్య. పెరుగు రామయ్య. సుబ్బరాయుడు. తిరుపతయ్య. కోల్లయ్య . కృష్ణారెడ్డి.ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అని రాష్ట్రవ్యాప్తంగా వైసిపి చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక సంవత్సరం పూర్తి అయిన తర్వాత ఎలక్షన్లకు ముందు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి ప్రజలకు మోసం చేసి అధికారంలోకి రావటం జరిగిందని. సూపర్ సిక్స్ పథకాల్లో గత సంవత్సరంలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఇంతకుముందు జగనన్న ఎలక్షన్లకు ముందు ఇచ్చిన హామీల ప్రకారం నవరత్నాల కార్యక్రమాన్ని పూర్తిచేయడం జరిగిందని ఇప్పుడు ప్రజలందరూ గమనిస్తున్నారని. ఇప్పుడు బాధపడుతున్నారని. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం. అభివృద్ధికి తొలి అడుగు అని మళ్ళీ ప్రజల్లోకి కరపత్రాలు తీసుకొని రావడం జరుగుతున్నదని. నిత్యవసర వస్తువులు విపరీతంగా పెరిగాయని. విద్యుత్ చార్జీలు పెరిగాయని.విద్య. వైద్యం. వ్యవసాయం. పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతు లు అప్పుల పాలై అవస్థలు.పడుతున్నారని. గత ప్రభుత్వంలో రైతులకు మంచి గిట్టుబాటు ధర లు ప్రభుత్వం కల్పించిందని ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగిందని ఇప్పుడు అలా జరగడం లేదని రైతులు వాపోతున్నారు. ఆయన ఆవేదన వ్యక్తపరచడం జరిగింది.

## శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం పాబోలువారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన లికనిగిరి నియోజకవర్గం వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా సీతారాముల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.ముందుగా వేదపండితులు వారికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దుశ్శాలువ, పూలదండ తో ఘనంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారిని సన్మానించారు. ఈ మహోత్సవంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, గట్ల విజయభాస్కర్ రెడ్డి, పోలినేని శ్రీనివాసులు చౌదరి, జడ్పిటిసి మేకల శ్రీనివాస్ యాదవ్, చీమలదిన్నె వెంగయ్య, షేక్ గయాజ్ భాష, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం, గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, చీమల దిన్నె సురేష్, మట్లే కొండలరావు , జాజుల నాగేశ్వరరావు, పొలుబోయిన నరసింహ రావు, కాసుల బాల గురవయ్య, ఉప్పుటూరి నరసింహారావు, జాజుల మహేశ్వర రావు, జాజుల సురేష్, జాజుల ప్రభాకర్, జాజుల మనోహర్, మట్లే నారాయణరావు, మట్లే మురళి, ఉప్పుటూరి మాలకొండయ్య, చీమలదిన్నె వేణు, నాగూర్ భాష, సైకం సుబ్బారెడ్డి, కందుల సుబ్బారెడ్డి, బాసు మాలకొండ రెడ్డి, తుమ్మా పిచ్చిరెడ్డి, తుమ్మా రవి, యర్రగొర్ల మల్లిఖార్జున,మట్లే మహేశ్, గుంజి రవీంద్ర, సంకే నవీన్ ,చీమలదిన్నె సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేత లక్ష్యం దిశగా అడుగులు మాదాసు రమేష్ బాబు





పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలం జనసేన పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల స్థాయి ఆత్మీయ సమావేశనికి ముఖ్య అతిదులుగా పాల్గొన్న, మాదాసు రమేష్ బాబు ఆంధ్ర సెంట్రల్ జోనల్ కమిటీ మెంబెర్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాన్ని బలోపేతం చేస్తామని ఆయన అడుగుజాడల్లో నడుస్తామని సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి యలమందల రహీముల్లా పేద్దచేరల్లోపల్లి మండల అధ్యక్షులు బండారు రాజు జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబెర్ రామిశెట్టి సునీల్ మరియు మండలంలోని జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు హాజీ మనవడి బారసాల
# వేడుకలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు టౌన్ అనిల్ గార్డెన్స్ లో వైయస్సార్‌సీపీ నాయకులు ఈనాడు హాజీ మనవడి బారసాల వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన వైయస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా దుశ్శాలువ, గజమాలతో ఇంచార్జి దద్దాల నారాయణ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదాల సాయి కిరణ్, గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ బారా షరీఫ్, షేక్ మాభాష,చల్లా సుబ్బారావు, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి ,కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలు రెడ్డి,గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్,షంషీర్,షేక్ షబ్బీర్, షేక్ జమీలా బేగం,షేక్ ఆరీఫ్, భాష,రజాక్ ,హుస్సేన్ భాష ,చాంద్బాషా,మర్రి రాజు, రాచకొండ మహేంద్ర, ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రసాద్ సార్ కు ఘనంగా నివాళులర్పించిన
# ఎమ్మెల్యే ఉగ్ర, మాజీ ఏఎంసి దారపనేని



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడు ముఖ్య సలహాదారు, విశ్రాంత ఎండివో చీమలమర్రి ప్రసాద్ రావు (84) భౌతికాయానికి సోమవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారుపేరైన కీర్తిశేషులు పెద్దాయన ఇరిగినేని తిరుపతి నాయుడుకు ముఖ్య అనుచరులుగా నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ప్రసాద్ సార్ సపరిచితులని ప్రసాద్ సార్ సేవలు నియోజకవర్గంలోని ప్రజలందరికీ చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వాసవి సముదాయక సత్రాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్, కౌన్సిలర్ దేవకి రాజీవ్, మాజీ ఎంపీటీసీ షేక్ డిష్ జిలాని, మాజీ కౌన్సిలర్ ఫయాజ్, సయ్యద్ నాయబ్ రసూల్, సిపిఐ రవి, హాజరత్ అలీ, భూతల పల్లి కొండారెడ్డి, చెక్ పోస్ట్ ఫిరోజ్, జిలాని, రవి, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# గవర్నమెంట్ దావకానాలో నీళ్ళమయం



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెం పట్టణంలో చిన్నపాటి వర్షానికి ఆసుపత్రి మొత్తం నీళ్ళమయం అయినది ఎర్రగొండపాలెం లో డ్రైనేజీ బూడిపోవడం వల్ల నీళ్లు పోయే మార్గం లేక జనాలు వాహనాలు స్కూలు పిల్లలు రోడ్డు మీద నీళ్లు నిలబడిపోవడం పోవడం వల్ల పేషెంట్లకు హాస్పటల్ వచ్చిన జనాలకు చాలా ఇబ్బందికరముగా ఎర్రగొండపాలెం ప్రజలు పడుతున్నారు.

# గుర్రం వారి గృహప్రవేశం
# పంచెల కార్యక్రమాల్లో పాల్గొన్న దారపనేని



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కీర్తిశేషులు గుర్రం నరసింహనాయుడు, శ్రీమతి రమణమ్మ దంపతుల కుమారుడు గుర్రం నాగార్జున, శ్రీమతి హరిత దంపతుల గృహప్రవేశం కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని గుర్రం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన గుర్రం నాగార్జున శ్రీమతి హరిత దంపతుల కుమారులు చిరంజీవి నాగ లోకేష్, నాగ శశాంక్ ల పంచెల కార్యక్రమములో పాల్గొని చిన్నారులను దారపనేని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో దారపనేని కృష్ణ, నూతంగి వెంకటనారాయణ, మేడసాని చెన్నయ్య, శ్రీమతి లక్ష్మి దంపతులు, గుర్రం వారి కుటుంబ సభ్యులు, మేడసాని వారి కుటుంబ సభ్యులు, తక్కెళ్ళ పాటి వారి కుటుంబ సభ్యులు, ఏనుగంటి వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని గుర్రం నాగార్జున, హరిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.




## సాయి దివ్య మందిరంలో
# సాయిబాబాకు ప్రత్యేక పూజలు

దోర్నాల, మండలం రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం దోర్నాల్లో ప్రేమ సాయి దివ్య మందిరంలో సాయిబాబాకు శ్రావణ సోమవారం భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రేమ సాయి దివ్య మందిరంకు వచ్చిన భక్తులందరికీ దోర్నాల మండలం య దవల్లి గ్రామ వాస్తవ్యులు పెరుమళ్ళ శ్రీనివాసులు ధర్మపత్ని రంగ సౌభాగ్యమ్మ లు అన్నా ప్రసాద%శీ%ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల ప్రేమ సాయి దివ్య మందిరం అధ్యక్షులు మేడ లక్ష్మీ ప్రసన్న కమిటీ మెంబర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కావలిలో సెల్ ఫోనులు సరెండర్ చేసిన అంగన్వాడీలు



(శుభోదయం న్యూస్) కావలి: రాష్ట్ర సిఐటియు అనుబంధ సంస్థ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపుమేరకు కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని కావలి,బోగోలు,దగదర్తి, అల్లూరు మండలాలలోని 14 సెక్టార్లలో పనిచేస్తున్న 350మంది అంగనవాడికార్యకర్తలు సోమవారం కావలిఐసిడియస్ ప్రాజెక్టుప్రధాన కార్యాలయంలో తమసెల్ ఫోనులనుసరెండర్ చేశారు. ఈసందర్భంగా సిఐటియు నాయకుడుపసుపులేటి పెంచలయ్యమాట్లాడుతూ ప్రభుత్వంఅంగన్వాడీలకుఇచ్చిన పనిచేయనిసెల్ ఫోనులు, పనికిమాలినయాప్ లతోనిత్యం నరకం అనుభవిస్తున్నారని,పని భారంపదిరెట్లుపెరిగిందితప్ప జీతాలలోమాత్రంమార్పు రాలేదన్నారు. కూటమిప్రభుత్వం ఎన్నికలకు ముందుఅంగన్వాడీల కనీసయాయమైనకోర్కెలు నెరవేరుస్తామనిహామీ ఇచ్చినప్పటికీఅధికారంలోనికి వచ్చినతర్వాతవారిసమస్యలను గాలికివదిలివేశారన్నారు. న్యాయమైనఅంగన్వాడీల డిమాండ్లసాధనలోభాగంగాసెల్ ఫోనులుసరెండర్ చేశారని,కొత్త సెల్ ఫోన్లుమంజూరుచేసి, న్యాయమైనకోర్కెలునెరవేర్చే వరకుఆందోళనకొనసాగిస్తామని హెచ్చరించారు. పైకార్యక్రమంలో సిఐటియునాయకులు బి.కృష్ణయ్య,అంగన్వాడి నాయకులుజయంతి,సుభాషిని, విజయలత,రఘురామమ్మ, పెంచలమ్మ,రజిత,అరుణ,సునీత, సౌజన్య, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అభివృద్ధిలో వైద్యులు భాగస్వాములు కావాలి

## ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు




గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : దైవం మనిషికి ప్రాణం పోస్తే ఆ వ్యక్తి ప్రాణం పోకుండా కాపాడి పునర్ జీవితాన్ని ఇచ్చే శక్తి వైద్యులకు మాత్రమే ఉందని, అందుకే మన సమాజంలో వైద్యులను దైవం భావిస్తారని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభిప్రాయపడ్డారు. మండల పరిధిలోని చిన్నఆవుటపల్లి గ్రామంలో గల పిన్నమనేని సిద్దార్థ వైద్య కళాశాల ఆవరణలో వారం రోజులపాటు జరిగే ఆరోగ్య అవగాహన ప్రదర్శన ను సోమవారం ఉదయం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యులు కేవలం డబ్బు సంపాదన కోసమే కాకుండా మానసిక తృప్తి కోసం పేద రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎంతోమంది వైద్యులు పేద రోగులకు ఉచితంగా వైద్య సాయం చేస్తూ సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. వైద్యులకు అనునిత్యం ఎన్నో సవాళ్లు ఎదురవుతాయని వాటిని ధీటుగా ఎదుర్కొని రోగుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధిలో వైద్యులు తమ వంతు సహకారం అందించాలన్నారు. రాష్ట్రంలో అధునాతన వసతులతో కూడిన వైద్యశాలలు అందుబాటులో లేకపోవడంతో రోగులు హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాలకు తరలి వెళ్లి వైద్య చికిత్సలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ చదువుకుంటున్న వైద్య విద్యార్థులు ప్రపంచంలో మేటి రాజధానిగా నిలవబోతున్న అమరావతి ప్రాంతంలో వైద్యశాలలు ఏర్పాటు చేసి అమరావతిని మెడికల్ హబ్ గా చేసే ప్రక్రియలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నాలు చేయాలని కోరారు. ఏ వృత్తిలో అయినా గెలుపుకు దగ్గర దారులంటూ లేవన్న యార్లగడ్డ హార్డ్ వర్క్ ద్వారానే గెలుపు సాధ్యమని స్పష్టం చేశారు. 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన సిద్ధార్థ అకాడమీ లాభాపేక్ష లేకుండా నేడు 20 విద్యాసంస్థలతో, ప్రతి ఏటా 26 వేల మంది విద్యార్థులకు విద్యను అందించటం అభినందనీయమన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పాఠశాలలు, కళాశాలలను అకాడమీ తీసుకుని వాటికి పూర్వవైభం తీసుకురావటానికి కృషి చేయాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించడం అభినందనీయమని దీన్ని నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని అధ్యాపకులను విద్యార్థులను ఈ సందర్భంగా యార్లగడ్డ అభినందించారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు మలినేని రాజయ్య మాట్లాడుతూ యార్లగడ్డ ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్న యార్లగడ్డను ఏదైనా పని అడిగితే ఆపని పూర్తి అయ్యేవరకు ఫాలోఅప్ చేస్తారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ మేజర్ భీమేశ్వరరావు, డైరెక్టర్ జనరల్ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, కోశాధికారి సూర్రెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల ఏవో అనిల్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామోజీరావు,తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శన ఆసాంతం తిలకించిన యార్లగడ్డ విద్యార్థులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన
# ఎమ్మెల్యే శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ సందర్శించారు. ప్రభుత్వ వైద్యుల నుంచి శాలువాలు, పూలమాలలతో ఘన స్వాగతం అందుకున్న ఆయన, కేంద్రంలో ఎక్స్‌రే గది, రక్త పరీక్ష గదిని ప్రారంభించారు వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేంద్రంలోని సిబ్బంది లోపాలు, సదుపాయాల కొరతలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనస్తేషియా, గైనకాలజీ వైద్యులు, పోస్టుమార్టం గది లేనప్పటికీ వాటిని త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేషనల్ హైవే అథారిటీ సహకారంతో అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోగులపై ప్రేమతో వ్యవహరించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు నాగమహేశ్వరి దేవి, లావణ్య, సంజీవ్, ఆనందరావు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ వైద్య సిబ్బంది మరియు దోర్నాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి అలాగే దోర్నాల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొన్నారు

## పేద ప్రజల ఆకలి బాధలు తీర్చడం కోసమే
# అన్నా క్యాంటీన్ల ఏర్పాటు


### తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్



ఉయ్యూరు, (శుభోదయం న్యూస్) : సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు పట్టణ పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాథరావు ఆధ్వర్యంలో ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో ఇరవయ్యవ వార్డు లో మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ .. పేదప్రజలు ఎవరూ కూడా ఆకలితో అలమటించకూడదనే మంచి ఉద్దేశ్యంతోముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశారని కానీ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను తీసివేసి పేదవారి కడుపు కొట్టారని అన్నారు,గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించారని,రాష్ట్ర వ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్ల ద్వారాపేదలకు ఐదు రూపాయలకే కూటమి ప్రభుత్వం భోజనం పెడుతుందని అన్నారు ప్రతి రోజూ మూడు పూటల అన్నా క్యాంటీన్లలో సుమారు రెండులక్షల మంది పేదలు భోజనం టిఫిన్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో %భూజా% చైర్మెన్ కూనపరెడ్డి వాసు, పాన్ చిరంజీవి,కౌన్సిలర్ సుధారాణి, శివాలయం చైర్మెన్ కుటుంబరావు, సయ్యద్ అజ్మతుల్లా, బూరెల నరేష్, నజీర్,చలపాటి శ్రీను,పైడియ్య,మీసాల అప్పల నాయుడు,చంటి,భాగ్యరాజు,సురేష్, లంకా అప్పల నాయుడు,నరసింహారావు,శ్రీకాంత్, బాజాని ,గుర్నాధం, పత్రి సాయి,ఆషా,నరసింహారావు,ఎంజె రవి,తిరుపతిరావు,దుర్గా, ప్రసాద్,ర్. వెంకట్,నరసింహారావు,సుజిత్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆయావార్డుల కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



# పిల్లా వాసు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు




పెనమలూరు, నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : తన ముఖ్య అనుచరుడు పిల్లా వాసు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ అధ్యక్షులు శ్రీ వైవిబి రాజేంద్రప్రసాద్.

# కామారెడ్డికి ప్రతీ ఒక్కరూ కదలిరావాలి



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీయస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మంగళవారం రోజున కామారెడ్డికి విచేస్తున్నందున ఆసరా పింఛన్ దారులు, ఎంఆర్పీయస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రతీ ఒక్కరూ కదిలిరావాలని ఎంఆర్పీయస్ బీర్కూర్ మండల సీనియర్ నాయకులు మెక్క శివరాజ్ అన్నారు. ఈ సందర్భంగా అయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అదేవిదంగా ఆసరా పింఛన్ దారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. వాటి సాధనలో భాగంగా పోరాటం చేస్తూ, ప్రభుత్వాన్ని ఎండగట్టే కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ సభకు తరలి రావాలని అయన కోరారు.

## సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో
# రామగుండం విద్యార్థుల ప్రతిభ



శుభోదయం న్యూస్, పెద్దపెల్లి జిల్లా ఆగస్టు 4: ఆదివారం రోజున ఖమ్మంలోని ఎంబీఎస్ గార్డెన్ లో సౌత్ ఇండియా డబ్ల్యూ ఎఫ్ ఎస్ కె ఓ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ఈ టోర్నమెంట్ లో 1123 విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి జిల్లా రామగుండంకి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని విద్యార్థులు కుమిత విభాగం లో బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలో ఎం. ముక్తిశ్రీ బంగారు పతకం హేమలత మహజి, వెండి పతకం, కలర్ బెల్ట్స్ కుమితి విభాగంలో ఎం. కార్తికేయన్, బంగారు పతకం,సాయి కీర్తన , వెండి పత కం, సిరాజ్, వెండి పతకం కీర్తి మహేజీ, బంగారు పతకం, తనుశ్రీ, బంగారు పతకం శ్రీ వర్షిని, బంగారు పతకం మోహిత్, వెండి పతనం మిథాలీ, వెండి పతకం కార్తిక, కాంస్య పతకం హర్షవర్ధన్, కాంస్య పతకం సౌత్ ఇండియా కరాటే టోర్నమెంట్ లో పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ తగరపు శంకర్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ సెక్రటరీ ఎం రమేష్, జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ట్రెజరర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ ఇన్స్ట్రక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, అభిజ్ఞ, స్పందన క్లబ్ విరవిహార్ సెక్రటరీ, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ గణేష్ రాజ్,చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, తల్లిదండ్రులు అభినందించారు.

## సంగెం మండల సెర్ప్- డిఆర్ డిఏ ఏపిఎంగా
# బాధ్యతలు చేపట్టిన గుజ్జుల రాజ్ కుమార్



శుభోదయం న్యూస్, సంగెం: మండల గ్రామీణ అభివృద్ధి శాఖలో ప్రభుత్వం ఇటీవల నిర్వహిస్తున్న సాధారణ బదిలీల నేపథ్యంలో జిల్లా లో దుగ్గొండి మండలంలో ఏపీఎంగా పనిచేస్తున్న రాజ్ కుమార్ సంగెం మండలానికి బదిలీపై వచ్చారు. ఏపీఎం గా శాంతి మండల సమైక్యా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. వీరిని శాంతి మండల సమైక్య అధ్యక్షురాలు, సీసీలు వివోఏలు కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి మండల సమైక్య అధ్యక్షురాలు ఉమాదేవి, సీసీలు సురేశ్, రాజయ్య, కుమారస్వామి, కృష్ణమూర్తి, ఎంఎస్ సిబ్బంది కృష్ణ, శివరాజ్, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ లావణ్య,వివో ల సంఘం ప్రతినిధులు విజయ్, సువర్ణ, శ్రీనివాస్, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## జాలిగామ అంగన్వాడి కేంద్రంలో
# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివ కుమార్ (శుభోదయం న్యూస్),ఆగస్టు 4: సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ లోని అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు,సామూహిక శ్రీమంతాలు,అన్న ప్రసన్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ భవాని,కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అప్పుడే పుట్టిన బిడ్డకు గంట లోపు వచ్చే ముర్రు పాలు వ్యాధి నిరోధక టీకా లాంటివని, ఆ బిడ్డకు తల్లి పాలు అమృతం లాంటివని పేర్కొన్నారు. ముర్రు పాలు శారీరకంగా, మానసికంగా బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతుందని సూచించారు. దీంతో పాటు బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. డబ్బా పాలు వద్దు...తల్లి పాలే ముద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో అంగన్వాడి టీచర్ ఎస్. సునీత, కే.అనిత,ఆశా వర్కర్స్ అరుంధతి,లావణ్య,ఆయా సిబ్బంది ఐలవ్వ,రాజమ్మ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ క్యాంపస్ లో అంబులెన్స్, హెల్త్ సెంటర్ ని ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచాలి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్), ఆగస్టు 4 : విద్యార్థికి న్యాయం చేయాలని విద్యార్థులు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. బి వి ఎమ్, ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు విద్యార్థి సంఘాల.. యూనివర్సిటీ రిజిస్టర్ యాదగిరి గారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో నిన్నటి రోజున ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థినికి న్యాయం చేయాలని సరైన సమయానికి యూనివర్సిటీలో అంబులెన్స్ ,డాక్టర్లు ,హెల్త్ సెంటర్ అందుబాటులో లేకపోవడం వలన ఆమె ప్రాణాలు పోయాయని విద్యార్థుల, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ఆఫీస్ ఎదుట ఆందోళన నిర్వహించడం జరిగింది. వైస్ ఛాన్సలర్, రిజిస్టర్ రావాలని నాలుగు గంటల పాటు ఆందోళన నిర్వహించడం జరిగింది.మరణించిన విద్యార్థికి 20 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని రిజిస్టర్ యాదగిరి గారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘల నాయకులు మాట్లాడుతూ సౌత్ క్యాంపస్ లో కొన్ని సంవత్సరాలుగా హెల్త్ సెంటర్ నిర్వహించకపోవడం అంబులెన్స్ ను ఏర్పాటు చేయకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే హెల్త్ సెంటర్ ని ఏర్పాటు చేసి డాక్టర్లను అందుబాటులో ఉంచాలని వాళ్లు డిమాండ్ చేశారు. సౌత్ క్యాంపస్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోభారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి గవియం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సురేష్, బీవీఎం జిల్లా అధ్యక్షులు యశ్వంత్, కార్యదర్శి బుల్లెట్,నాయకులు, నవీన్ ,ప్రభకర్,మణికంఠ,విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక స్టోన్ క్రషర్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 4:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి శివారులో సోమవారం నాడు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వినాయక స్టోన్ క్రషర్ ను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయనను స్టోన్ క్రషర్ యజమాని రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది మాటలలో కాకుండా మైనంపల్లి కుటుంబం చేతలలో చేసి చూపిస్తామని తెలిపారు.రెండు రాష్ట్రాలలో సైతం మైనంపల్లి సేవలు కొనసాగుతున్నాయని గత 30 సంవత్సరాల నుండి తాము ప్రభుత్వ నిధులతో కాకుండా సొంత డబ్బులతో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ,ప్రజలకు సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు.ప్రజలకు సేవలు అందించడానికి ఎప్పుడు మైనంపల్లి కుటుంబం ముందుంటుందని పేర్కొన్నారు.పదవి ఉన్నా పదవి లేకున్నా నిరంతరం ప్రజల అవసరతలు తీర్చడానికి తాము ఎల్లప్పుడు పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,దేమే యాదగిరి,సుందర్ సింగ్,చిలుక గంగాధర్,మాజీ ఎంపీటీసీ నాగులు,ముత్యం రెడ్డి,యెనిశెట్టి అశోక్,మహేందర్ రెడ్డి,సత్యనారాయణ,రాజురెడ్డి,గోపాల్ రెడ్డి,జీవన్,రాజాసింగ్,బాలు,విద్యాసాగర్,సుంకోజు దామోదర్ చారి,పోచమ్మల అశ్విని శ్రీనివాస్,డాకి స్వామి,పిట్ల ప్రకాష్,తొంటవాలి యాదగిరి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



రేగొండ , మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) రేగొండ మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాల్లో గరిష్ట ధర కన్నా ఎక్కువ ధరలకు అమ్ముతున్నారనే పిర్యాదులు అందితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ పాస్ మిషన్ స్టాక్ మరియు స్టాక్ రిజిస్టర్ నిలువలు బిల్ బుక్కు లు పరిశీలించారు.ఎలాంటి యూరియా కొరత లేదని కావున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, పంటల యొక్క దశలను బట్టి యూరియ రావడం జరుగుతుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 2136 బస్తాల యూరియా అందుబాటులో ఉందని సూచించారు.రైతులు పాసుబుక్ లేకపోయినా వారిని తిరస్కరించకూడదని, వారు ఎక్కడ సాగు చేస్తున్నారో తెలుసుకుని అవసరమైన ఎరువులు ఇవ్వాలన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సహాయ వ్యవసాయ సాంచాలకులు ఎన్. రమేష్, తాసిల్దార్ శ్వేత రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు బి గోవర్ధన్, బి మాళవిక, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ జగన్, శ్రీకాంత్ చారి, తదితరులు పాల్గొన్నారు.



## రేగొండ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్,మరియు రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి..



రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) రేగొండ మండల కేంద్రంలో రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సోమవారం రేగొండ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్య సేవల అమలు, పారిశుధ్య పరిస్థితులు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఆసుపత్రిలో రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరుపై వెంకటేశ్వర్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, ఔట్ పేషెంట్ విభాగాలు, ఇంటర్నల్ వార్డులు, మందుల నిల్వ స్టోర్ ను ఆయన తనిఖీ చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రభుత్వం వైద్య సేవలపై చాలా ఫోకస్ చేస్తుందని విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ వైద్య శాలలు కీలక భూమిక వహించాలని అన్నారు. పారిశుధ్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు తప్పనిసరిగా నిరంతరం కొనసాగాలని సూచించారు. ప్రజల్లో వైద్య సేవలపై నమ్మకం కలిగించేలా సేవలు అందించాలి అని తెలిపారు. వైద్య సిబ్బంది సేవలకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయన ప్రత్యేకంగా ఆదేశించారు. అనంతరం రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉపసంచాలకులు నాగరాజు, ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ హిమబిందు, హెల్త్ ఆఫీసర్ సుధ, ల్యాబ్ టెక్నీషియన్ పోశయ్య, నర్సింగ్ ఆఫీసర్స్ నిర్మల, రాజేంద్ర కుమార్, ఫార్మసిస్ట్ సులక్షణ, తదితరులు పాల్గొన్నారు.

### ఫిష్ వెంకట్ కుటుంబాన్ని పరామర్శించిన

## రియల్ హీరో సోనూసూద్

**అడ్డగుట్ట లోని ఫిష్ వెంకట్ చిత్రపటానికి నివాళులు**



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్),ఆగస్ట్ 04: తెలుగు సినీ యాక్టర్ ఫిష్ వెంకట్ మృతి బాధాకరమని, టాలీవుడ్ నటుడు రియల్ హీరో సోనుసుద్ అన్నారు. సోమవారం అడ్డగుట్టలోని ఫిష్ వెంకట్ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఫిష్ వెంకట్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని సోనుసూద్ తెలిపారు. ఫిష్ వెంకట్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సోనుసూద్ మాట్లాడుతూ... ఫిష్ వెంకట్ మరణం తనకు ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. వారి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఫిష్ వెంకట్ మరణం తీరని లోటని తనతో అత్యంత ఆప్యాయంగా ఉండే వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఫిష్ వెంకట్ తెలుగు సినిమాలలో నటిస్తున్న, తనతో స్నేహపూర్వకంగా ఉండే వారిని చెప్పారు. వివిధ సినిమాలలో నటించిన మంచి పేరు తెచ్చుకున్నారని వెల్లడించారు. ఫిష్ వెంకట్ కుటుంబ సభ్యులు వారి సమస్యలను సోనుసూద్ కు వివరించారు.



## భూ భారతి చట్టం ద్వారా పట్టాదారు పాసుపుస్తకం

**ఆనందం వ్యక్తం చేసిన తాటికొండ లక్ష్మి**



మెదక్ ఆగస్టు 4 శుభోదయం న్యూస్ - (మల్లొడ్డి కృష్ణ): భూ భారతి చట్టం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో నా యొక్క భూమికి పట్టాదార్ పాస్ పుస్తకం లభించిందని తాటికొండ లక్ష్మి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ప్రజావాణి హాల్లో శంకరంపేట మండలం చెన్నంపేట గ్రామానికి చెందిన తాటికొండ లక్ష్మి 01 ఎకరం 25 కుంటలు భూమికి సంబంధించిన ధరణిలో ఉన్న సమస్యలను భూ భారతి చట్టం ద్వారా నివృత్తి చేసి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రేత్యేక చొరవ తీసుకున్నారు ఈరోజు ప్రజావాణి హాల్లో తాడికొండ లక్ష్మికి తన భూమికి సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకం కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని అర్హతలు ఉన్నవారికి ధరణి సమస్యను పరిష్కరించి భూ భారతి నిబంధనలను అనుసరిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా నిజమైన హక్కుదారులకు భూమిని చెందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ధరణిలో ఉన్న సమస్యను పరిష్కరించి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకున్న కలెక్టర్ గారికి తాటికొండ లక్ష్మి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం

**చేగుంట మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించిన జిల్లా కలెక్టర్**



మెదక్ ఆగస్టు 4 శుభోదయం న్యూస్- (మల్లొడ్డి కృష్ణ): సోమవారం చేగుంట మండలంలో కసాన్ పల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను, పరిశీలించారు. ముందుగా మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోధన విధానాన్ని స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శవంతంగా నిలుస్తాయన్నారు.గర్భిణీలకు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించడంలో రాజీ పడేది లేదని ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించాలన్నారు, అనంతరం ఇందిరమ్మండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ పేదవారికి సొంత ఇంటి కల నెరవాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని అత్యంత నిరుపేదలకు అన్ని అర్హతలు పరిశీలించి ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని త్వరితగతిన ఇండ్లు నిర్మించుకొని దశలవారీగా బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో పర్యటించి ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసర పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలను, పంచాయతీ సెక్రెటరీ, ఆశ కార్యకర్తలకు వివరిస్తూ మీరు నిల్వ లేకుండా చూడాలని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించేందుకు ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు, ఫాగింగ్ చేయించాలన్నారు తదుపరి విద్యుత్ సబ్స్టేషన్ పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యే విధానాన్ని సంబంధిత విద్యుత్ అధికారులను అడిగి తెలుసుకున్నారు నిరంతరాయ విద్యుత్ అందించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని సబ్ స్టేషన్ లో సమస్యలు తలెత్తకుండా అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరాను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ బాధితులకు న్యాయం చేయాలంటూ తాసిల్దారికి వినతి పత్రం అందజేత



జిన్నారం, (శుభోదయం న్యూస్): జిన్నారం మండల కేంద్రంలో సర్వేనెంబర్ 1 మరియు సర్వేనెంబర్ 376 జంగంపేట్ జిన్నారం రైతులు వారికి న్యాయం చేయాలంటూ తాసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. గత ప్రభుత్వం అయంలో హెచ్ఎండిఏ వారు 180 ఎకరాల భూమిని రైతుల నుంచి సేకరించి వారికి నష్టపరిహారంగా 600 గజాల హెచ్ఎండిఏ లే అవుట్ చేసి అందజేస్తామని రైతులకు తెలిపి వారి కి కలెక్టర్ నుంచి 600 గజాల స్థలాన్ని అందజేస్తామని ప్రొసె డింగ్ పత్రాన్ని అందజేయడం జరిగింది. నాలుగు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుంది ఇంతవరకు మాకు 600 గజాల భూమి ఇప్పటివరకు ఇవ్వలేదు అని భూబాధితులు అంటున్నారు లేదంటే మా భూములు మాకు ఇవ్వండి అంటూ రైతులు ఆందోళన దిగారు అప్పుడు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఎమ్మార్వో ఆర్డీవో హెచ్ఎండిఏ అధికారులు ఆధ్వర్యంలో పత్రాలు అందజేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు ప్రొసెటింగ్ ఇచ్చి పొజిషన్ చూపెట్టడానికి ఇన్ని సంవత్సరాలు గడిచిన నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు తాసిల్దార్ కి తెలియజేయడం జరిగింది. మా పొజిషన్ మాకు చూపించండి లేదా మా భూములు మాకు ఇవ్వండి అంటూ రైతులు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మ్యాదరి విట్టల్, బ్రహ్మం దర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, తోట నర్సింగ్ రావు, ఇది గాని మల్లేష్, యాదయ్య, మ్యాదరి రమేష్,కొరబోయిన పోచయ్య, యాదయ్య, నిఖిల్ గౌడ్, తదితరులు పాల్గొని వినతి పత్రం అందజేయడం జరిగింది.

## నేడు పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు**

**బి ఆర్ ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): తెలంగాణ భవన్ పెద్దపల్లి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో తేదీ:05-08-2025, మంగళవారం ఉదయం 11 గంటలకు సమావేశం మరియు కాళేశ్వరం ప్రాజెక్ట్ గొప్ప తనాన్ని వివరిస్తూ మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంది. కావున పెద్దపల్లి, మంథని,రామగుండం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీ లు,మాజీ సర్పంచులు, మాజీ ఎం.పీ.టీ.సీ.లు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, సొసైటీ చైర్మన్ లు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు,బి ఆర్ ఎస్ డివిజన్ మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ మరియు గ్రామ కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు,పట్టణ మండల కమిటీ సభ్యులు," బి ఆర్ ఎస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీబీజీకేస్ నాయకులు, మీడియా మిత్రులు మరియు కార్యకర్తలు అందరూ రావాలని కోరుతున్నాను.

## సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఫారెస్ట్ డిజిఎం హరి నారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసిన వడ్లకొండ మహేందర్ గౌడ్



నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్
పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు
వడ్లకొండ మహేందర్ గౌడ్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా లో నూతన బాధ్యతలు తీసుకున్న సింగరేణి ఫారెస్ట్ డి.జి.ఎం హరినారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, ఇది మన హక్కు సమాచార డిజిటల్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ వడ్లకొండ మహేందర్ గౌడ్, వారితో మషబతుల పవన్, నల్గొండ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ టి పి సి లోని ఈఎస్ఐ డిస్పెన్సరీ లో సిబ్బంది కొరత,

**కొత్త ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మించాలని ఈ ప్రాంత కార్మికుల డిమాండ్**

**పెద్దపల్లి జిల్లా అసంఘటిత కార్మిక వర్గ జిల్లా అధ్యక్షులు అహ్మద్ బాబా**



రామగుండం మండలం, రిపోర్టర్-(శుభోదయం న్యూస్): స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీ ఎన్ టి పి సి నందు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అసంఘటీత కార్మిక వర్గ జిల్లా అధ్యక్షులు అహ్మద్ బాబా స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీ ఇంచార్జి డాక్టర్ గాయత్రి దేవి ని కలవడం జరిగింది. స్థానిక డిస్పెన్సరీ నందు ఇన్సూరెన్స్ పర్సన్స్ కు కలుగు అసౌకర్యల గురించి డాక్టర్ తో చర్చించడం జరిగింది. అందుకు గాను ఇంచార్జ్ డాక్టర్ గాయత్రీ దేవి సానుకూలంగా స్పందించారు. ఇంత పెద్ద మొత్తం లో అనగా దాదాపుగా 50000 ఐపీలు కలిగి ఉన్న ఎన్టిపిసి డిస్పెన్సరీ ఒక్క డాక్టర్ గారితో మరియు నామామాత్రపు ఉద్యోగులతో డిస్పెన్సరీ నడుపుతున్నారు. ఈఎస్ఐ నామ్స్ ప్రకారంగా ఎక్కడైతే 10000 ఐపీ లు మరియు ఇంకా ఎక్కువ కలిగి ఉన్నట్లయితే అక్కడ డబ్బుల్ షిఫ్ట్ డిస్పెన్సరీ గ మారుతుంది అందులకు 6-గురు మెడికల్ ఆఫీసర్స్ ఉండాలి,నర్సింగ్ ఆఫీసర్స్- 4 గురు ఉండాలి, ఫార్మాసిస్ట్స్ -6 గురు ఉండాలి. ల్యాబ్ టెక్నీషియన్స్ అవసరానికి తగ్గట్టుగా నియమించాలి సపోర్ట్ స్టాఫ్- 4గురు ఉండాలి. మరియు నాన్ మెడికల్ స్టాఫ్, హెడ్ క్లీర్క్-1 యూడీసీ క్యాషియర్ -1,యు డి సి-2,ఎల్ డి సి -1 వీరందరూ కలిసి డబల్ షిఫ్ట్ లో డ్యూటీ లు చేయాలి. కానీ ఇక్కడి డిస్పెన్సరీ పరిస్థితి అధ్వానంగా తయారైంది. నామ మాత్రపు ఉద్యోగుల తో డిస్పెన్సరీ రన్ చేస్తున్నారు. అవసరాని కి తగ్గట్టు డాక్టర్ లు మరియు మెడికల్ సిబ్బంది మరియు నాన్ మెడికల్ సిబ్బందిని ఈఎస్ఐ నార్మ్స్ ప్రకారం నియమించాలని స్థానిక డాక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఒక ఎన్టిపిసి రామగుండం నుండే కాకుండా చుట్టుపక్కల గల 100 కిలోమీటర్లు రేడియస్ నుండి ఐపీ లు ఇక్కడి డిస్పెన్సరీ సేవలకు వస్తున్నారు. కావున ఎన్టిపిసి యాజమాన్యం కూడా సీస్సార్ నిధులతో ఇక్కడికి వచ్చే స్థానికేతర కార్మికుల శ్రేయస్సు కోరి మనకు మరియు దూరం నుండి వచ్చేవారికి అనుకూలంగా డిస్పెన్సరీ ని ఇంకా పెద్ద మొత్తంలో నిర్మించాలని ఇప్పుడున్న డిస్పెన్సరీ నందు గోడలకు వర్షాల కారణంగా చెదలు వస్తుంది. అందులకు నిలువ చేసి ఉన్న మెడిసిన్ పాడైపోతుంది. కనుక ఎన్ టీ పి సి యాజమాన్యం వెంటనే నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ఎన్ టి పి సి డిస్పెన్సరీ కి తగు మరమ్మతులు చేయాలని అసంఘటిత కార్మిక జిల్లా అధ్యక్షులు గా డిమాండ్ చేస్తున్నాను. మరియు అతి త్వరలో అభివృద్ధిలో రామగుండం ని ముందుకు తీసుకువెళ్లే సంకల్ప దీక్షపరుడైనా నిరంతరం రామగుండం కోసం శ్రమిస్తున్న స్థానిక రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని ఈఎస్ఐ డిస్పెన్సరీ కి సందర్శన కై వారిని కలసి ఇక్కడి పరిస్థితులు విన్నవించుకుంటామని అధ్యక్షులు అహ్మద్ బాబా తెలిపారు.

## అక్రమ లేఅవుట్లకు అడ్డ పెద్ద బొంకూర్

ప్రభుత్వ ఆదాయానికి గండి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -4 : పెద్దపల్లి మండలంలోని పెద్ద బొంకూర్ గ్రామ పంచాయతీ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ లేఔట్లు వెలుస్తున్నాయి. ఇట్టి అక్రమ లేఔట్లకు ఎలాంటి సంబంధిత శాఖ ప్రభుత్వం అనుమతులు లేవని వ్యవసాయ భూములను కొనుగోలు నాలా కన్వర్షన్ చేసి ప్లాటుగా భూములను అమ్ముతున్నారని గ్రామ ప్రజల నుండి ఆరోపణలు వస్తున్నాయి. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి 1 కిలోమీటర్ దూరంలో గల పెద్దబొంకూర్ పెద్దపల్లి నుండి కరీంనగర్ వెళ్లే ప్రధాన రాజీవ్ రహదారికి పక్కన ఉన్న గ్రామం కావడంతో విచ్చలవిడిగా అక్రమ లేఔట్లు ఏర్పడుతున్నప్పటికీ అక్రమ లేఅవుట్ దారులపై , పంచాయతీ కార్యదర్శి కేవలం నోటీసులకే పరిమితం చేస్తున్నారు. పెద్దబొంకూర్ గ్రామంలో చాలా వరకు ఏర్పడిన అక్రమ లేఅవుట్లలో ఇదే పరిస్థితి పెద్దపల్లి కి చెందిన ఒక రియాల్ ఎస్టేట్ వ్యాపారి (6) ఎకరాలలో అక్రమ లేఔట్ ఏర్పాటు చేస్తే అట్టి అక్రమ లేఔట్ లో ఖని రాళ్లను (ప్లాట్లుగా ఏర్పాటు చేసిన రాళ్లను) తొలగించకుండా కేవలం నోటీసులు మాత్రమే ఇస్తున్నారని. చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని తద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని పెద్దబొంకూర్ గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న అక్రమ లేఅవుట్ లలో 1 గుంట స్థలానికి 10 నుంచి 30 లక్షల లోపు ఉంటుందని , 1 ఎకరాకి 1 కోటి 50 లక్షలు నుంచి 4 కోట్ల వరకు ఉంటుందని. ఈ అక్రమ లేఅవుట్ దారుల నుండి భూములు అమ్మకాలు కొనుగోలు జరగడం ద్వారా ఇండ్ల స్థలాలకు భూమి కొనుగోలు చేసిన వాళ్లకు గ్రామ పంచాయతీ అనుమతులు రావడం లేదని.ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

## గచ్చిబౌలిలో ఎలీ లిల్లీ ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -4: 2024-25లో హైదరాబాద్ లో 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. ఇది దేశంలోనే ఒక రికార్డు. మాకు, ఇతర రాష్ట్రాలకు పోలికే లేదు. మాకు మేమే పోటీ. 2025-26లో 100 జేసీసీలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు వెళ్తున్నాం. మెడ్ టెక్ రంగంలో తెలంగాణ అవకాశాల గని. లైఫ్ సైన్సెస్, డిజిటల్ హెల్త్, ఏఐ ఇన్ హెల్త్ కేర్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ తో ఇండస్ట్రీ పాలసీని అనుసంధానం చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఏటా 3 లక్షల మంది స్టెమ్ గ్రాడ్యుయేట్స్ బయటకు వస్తున్నారు. జీనోమ్ వ్యాలీ, మెడ్ టెక్ పార్క్ లాంటి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. త్వరలోనే కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. తెలంగాణ ను మెడ్ టెక్ క్యాపిటల్ గా తీర్చి దిద్దేందుకు చిత్త శుద్ధితో కృషి చేస్తున్నాం. ఇప్పటికే మన దగ్గర దిగ్గజ సంస్థలు నోవార్టిస్, ఆస్ట్రజేనేకా, మెడ్ ట్రానిక్ లాంటివి ఎన్నో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఈ జాబితాలో ఎలీ లిల్లీ కూడా చేరడంతో మెడ్ టెక్ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆర్ %డ%డీ ల్యాబ్స్, మాన్యుఫాక్చరింగ్ స్పేస్, మెడ్ టెక్ పార్కుల కోసం తెలంగాణలో 1.1 కోట్ల చదరపు అడుగుల స్పేస్ ను సంబంధిత సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఇది దేశంలోనే అత్యధికం. ఇది నంబర్ కాదు... మెడ్ టెక్ రంగంలో దేశానికి దిక్సూచిగా మారిన తెలంగాణ ప్రగతికి నిదర్శనం. ఏఐ లీడ్ డ్రగ్ డిస్కవరీ, క్లౌడ్ బేస్డ్ క్లినికల్ ప్లాట్ఫామ్స్, ఆటోమేటెడ్ రెగ్యులేటరీ సిస్టమ్స్ తదితర అంశాలపై దృష్టి సారించనున్న ఎలీ లిల్లీ జీసీసీ మెడ్ టెక్ రంగంలో అద్భుతాలను ఆవిష్కృస్తుందని బలంగా విశ్వసిస్తున్నా. మెడ్ టెక్ రంగంలో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని అంతర్జాతీయ, జాతీయ సంస్థలకు ఈ వేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కోరుతున్నా0. రైజింగ్ తెలంగాణలో భాగస్వామ్యం కావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు పెద్దపల్లి పర్యటన



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -4: ఈ సందర్భంగా పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు.పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు. జిల్లాల పర్యటనలో భాగంగా పెద్దపల్లి అసెంబ్లీకి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై మొదటిసారి పెద్దపల్లి కి విచ్చేస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలుకుతూ.తేది 05-08-2025 మంగళవారం ఉదయం. 10.00 గంటలకు ఎం.బీ గార్డెన్లో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశనికి పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి బూత్ నుండి ప్రతి వార్డు నుండి భారతీయ జనతా పార్టీ భూత్ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు సీనియర్ నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు తప్పకుండా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు అనీ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలార పర్వతాలు. పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్. మండల అధ్యక్షులు వేల్పుల రమేష్. కారంగుల శ్రీనివాస్. జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్. మేకల శ్రీనివాస్. ఈర్ల శంకర్. వొళ్లే తిరుపతి. ఉప్పు కిరణ్.ఎర్రోళ్ల శ్రీకాంత్. మధు కుక్క వంశీ.షిండే శివ సాయి. బీ జే పీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమము




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -4: పెద్దపల్లి లోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా మొదటి సంవత్సరం లో చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్ మాట్లాడుతూ డిప్లమా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులకు కళాశాల ఫౌండర్ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి. తరపున స్వాగతం పలుకుతూ విద్యార్థులకు తమ యొక్క కళాశాల ద్వారా విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కొరకు తమ కళాశాల ఉపాధ్యాయులు అంకితభావంతో దృఢమైన లక్ష్యం ముందుకు సాగుతాన్నాయని. ప్రతి విద్యార్థి కష్టపడే స్వభావం ఏర్పరచుకోవాలని ఈ మూడు సంవత్సరాలు చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా తమ యొక్క కళాశాల ఉపాధ్యాయులు కృషి చేస్తారని.విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్, విభాగాధిపతి డాక్టర్ నటరాజన్, స్వాతి, ప్రభాకర్ ,విజయ,రాజు, చంద్రశేఖర్ శ్రావణి, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వర్షానికి కుంటలను తలపిస్తున్న ప్రధాన రోడ్లు



నంద్యాల ప్రతినిధి - సుధాకర్ (శుభోదయం న్యూస్): డోన్ పట్టణంలో ప్రధాన వీధుల్లో సీసీ రోడ్లు దెబ్బతిని గుంతల మయం అయ్యాయని సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు సహాయ కార్యదర్శి ఎన్ కె రామ మోహన్ మున్సిపల్ కార్యాలయం మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆర్థిక మంత్రిగా ఉన్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తారు రోడ్లు వేశారు తప్ప పట్టణంలోని ప్రధాన వీధుల్లో సిమెంట్ రోడ్లు వేయడం మరచారన్నారు శ్రీరామ నగర్ టీచర్స్ కాలనీ నుండి పాత బస్టాండ్ కు వెళ్లే దారిలో చిన్న వర్షానికి నీరు రోడ్లమీదకి చేరి చిన్న చెరువులను తలపిస్తున్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పిల్లలు వృద్దులు కిందపడి అనారోగ్యానికి గురవుతున్నారని ఇవి పాలకుల కి కనపడడం లేదని వారు ప్రశ్నించారు ఇప్పుడున్న ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టాలని ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయకపోతే ప్రజలను కలుపుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రీ రామ్ నగర్, కొండపేట శాఖ కార్యదర్శులు బాల మద్దయ్య రామ్మోహన్ సహాయ కార్యదర్శి ఖాదర్ శీను తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

### తొమ్మిది మంది అరెస్ట్, రూ. 32,206/- నగదు, 07 సెల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



మెదక్ ఆగస్టు 4 శుభోదయం న్యూస్ (మల్లొడ్డికృష్ణ): జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపి ఎస్ ఆదేశాల మేరకు రంగంపేట్ గ్రామ పరిధిలోని అరిగే రమేష్ ఫామ్ హౌస్ లో కొందరు పేకాట ఆడుతునరానే సమాచారంతో మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీస్లు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారిని కొల్చారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం చేసి వారి వద్ద నుండి రూ. 32,206/- నగదు, 07 సెల్ ఫోన్లు మరియు 04 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత..

### లోక్‌సభలో గణాంకాలను వెల్లడించిన మంత్రి..!




2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది.ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత.. లోక్‌సభలో గణాంకాలను వెల్లడించిన మంత్రి..! 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంక్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది.ఈ కేసుల్లో రూ.58,772 కోట్ల పన్ను ఎగవేత జరిగిందని.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.30 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత, 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపుగా రూ.1.32లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను గుర్తించారని, 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.73,238కోట్లు, 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.49,384 కోట్ల జీఎస్టీ ఎగవేత జరిగిందని అధికారులు గుర్తించారు. గడిచిన ఐదేళ్లలో సీజీఎస్టీ ఫీల్డ్ అధికారులు రూ.91,370 కేసుల్లో దాదాపు రూ.7.08 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను అధికారులు గుర్తించారన్నారు. ఈక ఆలంలో స్వచ్ఛంద డిపాజిట్ల ద్వారా వసూలు చేసిన పన్నులు రూ.1.29 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి.2021 ఆర్థిక సంవత్సరం నుంచి 2025 ఆర్థిక సంవత్సరం మధ్య 44,938 కేసుల్లో దాదాపు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పన్ను ఎగవేత వేసినట్లు కేంద్రం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీఎన్ పన్ను ఎగువేతను నివారించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి చౌదరి లోక్‌సభలో తెలిపారు. ఈ-ఇన్వాయిస్ ద్వారా డిజిటలైజేషన్, జీఎస్టీ రివ్యూ తదితర చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ పన్ను ఎగవేతదారులను పట్టుకోవడంలో సహాయపడుతాయని చౌదరి లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.సవరించిన అంచనాలతో పోలిస్తే వాస్తవ నికర కేంద్ర జీఎస్టీ వసూళ్లపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు సవరించిన అంచనాలలో 96.7 శాతమని చౌదరి అన్నారు. నికర సీజీఎస్టీలో సీజీఎస్టీ, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ, పరిహార సెస్ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. 2025 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ వసూళ్లు రూ.10.26 లక్షల కోట్లకుపైగా ఉండగా, సవరించిన అంచనాలు దాదాపు రూ.10.62 లక్షల కోట్లు. 2024 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు రూ.9.57 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. సవరించిన అంచనాలు రూ.9.56 లక్షల కోట్లలో 100.1శాతం.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన.... బుద్ధం జై గౌడ ఉద్యమ నాయకులు



(శుభోదయం న్యూస్) బాపట్ల జిల్లా : హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న మహరాజ్ గౌడ్ 375వ జయంతి జాతీయ వారోత్సవాలకు ఈరోజు బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం బుద్ధం గ్రామంలో జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ అధ్యక్షతన "జై గౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పాల మురళి గౌడ్" ఆధ్వర్యంలో బుద్ధం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పల్లాలమ్మ తల్లి దేవస్థానంలో పూజారి ఉప్పాల కృష్ణమూర్తి గౌడ్ చేతుల మీదుగా వాల్ పోస్టర్లు, పాంప్లెంట్లు ఆవిష్కరించి అందరినీ ఆహ్వానించటం జరిగింది.ఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం నాయకులు, బీసీ బడుగు బలహీన వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తాన్ని శుద్ధి చేసే ఆహారాలు ఇవి.. రోజూ తింటే ఎలాంటి వ్యాధులు రావు..!



వాహనాలకు ఇంధనం ఎలాగో మన శరీరానికి రక్తం కూడా అలాగే ఇంధనంలా పనిచేస్తుంది. ఇది మన శరీరానికి శక్తిని, పోషకాలను అందిస్తుంది. ఆయా అవయవాల్లో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపిస్తుంది.వాహనాలకు ఇంధనం ఎలాగో మన శరీరానికి రక్తం కూడా అలాగే ఇంధనంలా పనిచేస్తుంది. ఇది మన శరీరానికి శక్తిని, పోషకాలను అందిస్తుంది. ఆయా అవయవాల్లో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపిస్తుంది. దీంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. అయితే మనం తినే ఆహారాలు, తాగే ద్రవాలు, పాటించే అలవాట్ల వల్ల మన శరీరంలో విష పదార్థాలు, వ్యర్థాలు పేరుకుపోతాయి. రక్తం కలుషితమైపోతుంది. వాటిని బయటకు పంపించలేదు. దీంతో శరీరం విష తుల్యంగా మారి వ్యాధులు వస్తాయి. కనుక రక్తం ఆరోగ్యంగా ఉండేలా చేసుకోవాలి. రక్తం శుద్ధి అయ్యే ఆహారాలను తినాలి. దీని వల్ల అవయవాల్లో ఉండే వ్యర్థాలు సైతం సులభంగా బయటకు పోతాయి. ఇక రక్తం శుద్ధి అయ్యేందుకు పలు ఆహారాలను తరచూ తినాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### ఆకుకూరలు..

పాలకూర, కొత్తిమీర, పుదీనా లాంటి ఆకుకూరలను తరచూ తినాలి. వీటిల్లో క్లోరోఫిల్ ఉంటుంది. ఇది రక్తంలో ఉండే టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. రక్తం శుద్ధి అయ్యేలా చేస్తుంది. ఈ ఆకుకూరల్లో యాంటీ ఆక్సిడెంట్లు సైతం అధికంగానే ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఆకుకూరల్లో ఉండే ఫైబర్ శరీరంలో ఉండే వ్యర్థాలను బయటకు పంపించేందుకు సహాయం చేస్తుంది. రోజు వారి ఆహారంలో బీట్ రూట్‌ను చేర్చుకున్నా కూడా మేలు జరుగుతుంది. బీట్ రూట్ రక్తాన్ని శుద్ధి చేయడమే కాక లివర్, కిడ్నీల్లో ఉండే వ్యర్థాలను కూడా బయటకు పంపిస్తుంది. దీంతో ఆయా అవయవాలు కూడా శుభ్రంగా ఉంటాయి. బీట్ రూట్‌లో ఉండే బీటాలెయిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు, నైట్రేట్లు శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. రోజూ బీట్‌రూట్‌ను తింటున్నా లేదా దాని జ్యూస్‌ను తాగుతున్నా కూడా ఫలితం ఉంటుంది.


### వెల్లుల్లి..

వెల్లుల్లిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. ఇందులో ఆల్లిసిన్ అనే సమ్మేళనం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపిస్తుంది. ముఖ్యంగా రక్తంతోపాటు కిడ్నీలు, లివర్ శుభ్రంగా మారుతాయి. వెల్లుల్లిలో ఉండే యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాల వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్ ఇన్ ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. పసుపును కూడా మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. ఇందులో కర్‌క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేయడంతోపాటు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటుంది. లివర్ వాపులను తగ్గిస్తుంది. శరీరాన్ని శుద్ధి చేస్తుంది. దీంతో రక్తంలో ఉండే టాక్సిన్లు బయటకు పోయి రక్తం శుద్ధి అవుతుంది.

### బెర్రీలు..

స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, క్రాన్ బెర్రీల వంటి బెర్రీ పండ్లను తింటున్నా కూడా ఎంతగానో మేలు జరుగుతుంది. బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. వీటిల్లో ఉండే ఆంథో సయనిన్స్ కారణంగా ఈ పండ్లను తింటే రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తశుద్ధి జరుగుతుంది. మూత్రాశయం, కిడ్నీలు, లివర్ సైతం శుద్ధి అవుతాయి. నిమ్మజాతికి చెందిన పండ్లను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లలో అధికంగా ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. నిమ్మరసంలో ఉండే సమ్మేళనాలు రక్తం, లివర్, కిడ్నీలను శుభ్రం చేస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. సీజనల్ వ్యాధుల నుంచి త్వరగా కోలుకుంటారు. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల రక్తాన్ని శుద్ధి చేసుకోవడంతోపాటు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

## నిందితుడికిగా మద్దుతుగా అఫిడవిట్.. సీనియర్ ఐపీఎస్ అధికారికి సుప్రీంకోర్టు షోకాజ్



బీహార్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి అశోక్ మిశ్రా సమస్తిపూర్ జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో ఓ క్రిమినల్ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి మద్దతుగా కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దాంతో అతడికి సుప్రీంకోర్టు షోకాజ్ నోటీస్ ఇచ్చింది. : క్రిమినల్ కేసు లో నిందితుడిగా ఉన్న ఓ వ్యక్తికి మద్దతుగా కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన సీనియర్ ఐపీఎస్ అధికారి కి సుప్రీంకోర్టు షాకాజ్ నోటీస్ జారీచేసింది. బీహార్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి అశోక్ మిశ్రా సమస్తిపూర్ జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న సమయంలో ఓ క్రిమినల్ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికి మద్దతుగా కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దాంతో అతడికి సుప్రీంకోర్టు షోకాజ్ నోటీస్ ఇచ్చింది.జస్టిస్ అహ్సన్ అమానుల్లా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి ధర్మాసనం అశోక్ మిశ్రా అఫిడవిట్‌ను పరిశీలించింది. కోర్టు ఆదేశాలను సీరియస్‌గా తీసుకోకుండా క్యాజువల్‌గా ఆ అఫిడవిట్‌ను దాఖలు చేసినట్లు గుర్తించింది. దానిపై కోర్టు ముందు ప్రత్యక్షంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. నిందితుడికి మద్దతుగా అఫిడవిట్ దాఖలు చేసినందుకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని ఆ నోటీసులలో ప్రశ్నించింది

## ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్న సిరాజ్



ఓవల్ టెస్టులో 9 వికెట్లు తీసిన సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. కీలకమైన రెండో ఇన్నింగ్స్‌లో అతను 5 వికెట్లు తీసి ఇంగ్లండ్‌ను దెబ్బతీశాడు.ఓవల్ : మొహమ్మద్ సిరాజ్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ఓవల్ టెస్టులో అతను మొత్తం 9 వికెట్లు తీసుకున్నాడు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీశాడతను. మ్యాచ్ గెలవడం సంతోషంగా ఉందన్నాడు. తొలి రోజు నుంచి అయిదో రోజు వరకు తీవ్రంగా పోరాడినట్లు చెప్పాడు. లైన్‌లో బౌలింగ్ చేసి, వత్తిడి పెంచాలన్న ఉద్దేశంతోనే బౌలింగ్ చేసినట్లు చెప్పాడు. ఇవాళ ఉదయం నిద్ర లేవగానే, ఆ పని చేయగలనన్న ఉద్దేశంతో మైదానంలోకి అడుగు పెట్టినట్లు తెలిపాడు. బిలీవ్.. నమ్మకం అన్న పిక్‌ను గూగుల్ నుంచి ఇవాళ ఉదయం డౌనలోడ్ చేసుకున్నట్లు సిరాజ్ వెల్లడించాడు. వాస్తవానికి




బ్రూక్ క్యాచ్‌ను జారవిరచడం పెద్ద పొరపాటే అన్నాడు. ఒకవేళ ఆ క్యాచ్‌ను పట్టి ఉంటే, బహుశా ఇవాళ ఉదయం మళ్లీ పిచ్‌లోకి అడుగుపెట్టేవాళ్లం కాదు అన్నాడు. కానీ బ్రూక్ చాలా అద్భుతంగా అటాక్ చేశాడని, అతని బ్యాటింగ్‌కు హ్యాట్సాప్ చెబుతున్నట్లు సిరాజ్ పేర్కొన్నాడు.

### హైదరాబాదులో దంచి కొట్టిన వర్షం...

# ట్రాఫిక్ కష్టాలు

హైదరాబాద్‌లో సోమవారం సాయంత్రం భారీ వర్షం
జలమయమైన రోడ్లతో పూర్తిగా స్తంభించిన ట్రాఫిక్
ఐటీ కారిడార్, కోఠి, బేగంబజార్‌లో తీవ్ర ఇబ్బందులు
రంగంలోకి దిగిన జీహెచ్‌ఎంసీ, పోలీసు బృందాలు
అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచన



హైదరాబాద్: భాగ్యనగరాన్ని సోమవారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. పగలంతా ఎండతో అల్లాడిన నగరవాసులకు, సాయంత్రం ఒక్కసారిగా కురిసిన కుండపోత వర్షం ఊహించని కష్టాలను తెచ్చిపెట్టింది. అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో మొదలైన వాన, గంటల తరబడి దంచి కొట్టడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని ఐటీ కారిడార్, బేగంబజార్, కోఠి, అమీర్‌పేట, పంజాగుట్ట వంటి కీలక ప్రాంతాల్లో వర్షం ప్రభావం తీవ్రంగా కనిపించింది. రోడ్లపై భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకుపోయారు. లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో స్థానిక ప్రజలు ఆందోళనకు గురయ్యారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ), నగర పోలీసు యంత్రాంగం వెంటనే రంగంలోకి దిగాయి. జీహెచ్‌ఎంసీకి చెందిన అత్యవసర బృందాలు రోడ్లపై నిలిచిన నీటిని తొలగించే పనులను ముమ్మరం చేశాయి. మరోవైపు, ట్రాఫిక్ పోలీసులు వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లిస్తూ ట్రాఫిక్‌ను నియంత్రించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో, నగర పోలీసులు ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. వర్షం తీవ్రత కొనసాగే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్షం కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో కూడా అంతరాయం ఏర్పడినట్లు సమాచారం అందింది.


## కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఏళ్ల తరబడి రైతులను వేధిస్తున్న ఏనుగుల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలో తొలిసారిగా చేపట్టిన 'ఆపరేషన్ కుంకీ' విజయవంతమైందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం మొగిలి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేస్తున్న అడవి ఏనుగుల గుంపును.. శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు విజయవంతంగా అడవిలోకి తరిమికొట్టాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్ సఫలం కావడంతో సరిహద్దు ప్రాంతాల రైతులకు భరోసా లభించినట్లయిందని పేర్కొన్నారు. "గత 15 రోజులుగా మొగిలి ప్రాంతంలోని మామిడి తోటలపై అడవి ఏనుగుల గుంపు దాడులు చేస్తూ తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ సమాచారంతో అప్రమత్తమైన అటవీ శాఖ అధికారులు 'ఆపరేషన్ కుంకీ'కి శ్రీకారం చుట్టారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఈ ఆపరేషన్‌ను కొనసాగించారు. ఇందులో భాగంగా కర్ణాటక నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కృష్ణ, జయంత్, వినాయక అనే మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించారు. ఈ కుంకీలు అడవి ఏనుగుల గుంపును ధైర్యంగా ఎదుర్కొని, తిరిగి అటవీ ప్రాంతంలోకి వెళ్లేలా దారి మళ్లించాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా 'కృష్ణ' అనే కుంకీ చాలా చురుగ్గా వ్యవహరించి ఆపరేషన్ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిందని వారు పేర్కొన్నారు. మొగిలి ప్రాంతంలో 15 రోజులుగా ఏనుగుల సంచారం ఉన్న సమాచారంతో అధికారులు ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తీసుకువచ్చిన అనంతరం రెండు నెలల శిక్షణ తర్వాత మొదటి ఆపరేషన్ విజయవంతంగా చేపట్టడం ఆనందాన్నిచ్చింది. ఏనుగుల సంచారంతో ఇబ్బందులు పడుతున్న సరిహద్దు ప్రాంతాల రైతులు, ప్రజలకు ఈ ఆపరేషన్ భరోసా ఇస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏనుగుల గుంపు నుంచి పంటలను, ప్రజల ప్రాణాలు కాపాడే దిశగా ప్రణాళికాబద్ధంగా పని చేస్తుంది అనడానికి కుంకీలతో చేపట్టిన ఆపరేషన్ తొలి అడుగు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న అటవీ అధికారులకు, మావటిలు, కావడిలకు అభినందనలు తెలియజేస్తున్నాను. అలాగే అడిగిన వెంటనే కుంకీ ఏనుగులు రాష్ట్రానికి ఇచ్చి సహకరించిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారికి, ఆ రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే గారికి మరోసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. తదుపరి ఆపరేషన్ పుంగనూరు అటవీ ప్రాంతంలో చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## పార్లమెంటు భవనంలోకి నిజమైన ఆవును తీసుకెళ్లాలి: శంకరాచార్య

ప్రభుత్వం ఆలస్యం చేస్తే పార్లమెంటుకు గోవులను తరలిస్తామని హెచ్చరిక
గోవును 'రాష్ట్రమాత'గా ప్రకటించి, గోవధను పూర్తిగా నిషేధించాలని విజ్ఞప్తి
గో సంరక్షణకు మద్దతిచ్చే అభ్యర్థులకే ఓటు వేయాలని ప్రజలకు పిలుపు
ప్రతి నియోజకవర్గంలో 'రామధామ్' పేరుతో గోశాలలు ఏర్పాటు చేయాలని సూచన



ఢిల్లీ: కొత్త పార్లమెంటు భవనంలోకి సజీవమైన గోవును తీసుకెళ్లి, దాని ఆశీస్సులు పొందాలని శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద డిమాండ్ చేశారు. నాడు పార్లమెంటులోకి ప్రవేశించేటప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో పట్టుకున్న రాజదండం (సెంగోల్)పై ఆవు ప్రతిమ ఉన్నప్పుడు, నిజమైన ఆవును ఎందుకు లోపలికి తీసుకెళ్లకూడదని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, దేశవ్యాప్తంగా గోవులను సేకరించి పార్లమెంటుకు తరలిస్తామని ఆయన హెచ్చరించారు. ఢిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన, గోవుకు సంబంధించిన పలు కీలక డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. గోవును 'రాష్ట్రమాత'గా ప్రకటించాలన్న డిమాండ్‌కు తమ ధర్మ సంసద్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. భారతదేశంలో గోవధను పూర్తిగా నిషేధించాలని, ప్రస్తుత పాలకులు ఈ విషయంలో తమను సంతృప్తిపరచలేదని ఆయన వ్యాఖ్యానించారు. "పాలు ఇచ్చే ఆవులను వధిస్తుంటే అమృత కాల ఉత్సవాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది" అని ఆయన అన్నారు. గో సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 100 గోవులతో 'రామధామ్' పేరుతో ఆశ్రయ కేంద్రాలు నిర్మించాలని ప్రతిపాదించారు. గోవుల సంరక్షణ చేపట్టే వారికి ఆర్థిక ప్రోత్సాహకాలు అందించాలని సూచించారు. ఉదాహరణకు, 100 ఆవులను సంరక్షించే వ్యక్తికి నెలకు రూ. 2 లక్షలు ఇవ్వాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గో సంరక్షణకు, సంబంధిత చట్టాలకు మద్దతిచ్చే అభ్యర్థులను మాత్రమే ప్రజలు ఎన్నుకోవాలని శంకరాచార్య కోరారు. అదేవిధంగా, మహారాష్ట్ర ప్రభుత్వం గోవును గౌరవించేందుకు ఒక ప్రత్యేక ప్రోటోకాల్‌ను రూపొందించాలని, దానిని ఉల్లంఘించిన వారికి కఠిన జరిమానాలు విధించాలని డిమాండ్ చేశారు.

### మన పోపుల పెట్టె పవర్ ఫుల్...

# మసాలా దినుసులతో దీర్ఘాయుష్షు!

వంటగదిలోని మసాలాలతోనే సంపూర్ణ ఆరోగ్యం
రుచి మాత్రమే కాదు, రోగనిరోధక శక్తిని పెంచే దినుసులు
పసుపు, మిరియాల కలయికతో ఎన్నో రెట్లు అధిక ప్రయోజనాలు
జీర్ణక్రియ, షుగర్ నియంత్రణలో జీలకర్ర, మెంతుల పాత్ర
సప్లిమెంట్లు అక్కర్లేదు, తక్కువ మోతాదులోనే అద్భుత ఫలితాలు
మన సంప్రదాయ విజ్ఞానానికి సైన్స్ జై కొడుతున్న వైనం



మన భారతీయ వంటగది కేవలం రుచికరమైన వంటకాలకు కేంద్రం మాత్రమే కాదు, అదొక అద్భుతమైన ఆరోగ్య కేంద్రం కూడా. తరతరాలుగా మన పెద్దలు వంటల్లో వాడుతున్న సుగంధ ద్రవ్యాలు కేవలం రుచి, వాసనకే పరిమితం కాదని, అవి మనల్ని ఆరోగ్యంగా ఉంచే గొప్ప ఔషధాలని ఆధునిక శాస్త్రవేత్తలు సైతం ఇప్పుడు నిర్ధారిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి ఇంట్లో ఉండే 'మసాలా డబ్బా'లోని దినుసులు రోగనిరోధక శక్తిని పెంచి, అనేక అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయని తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి.

అద్భుతాలు చేస్తున్న పోపుల దినుసులు!

పసుపులో 'కర్క్యుమిన్' అనే శక్తివంతమైన సమ్మేళనం ఉంటుంది. ఇది శరీరంలో వాపులను, నొప్పులను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. దీనికి మిరియాలు తోడైతే దాని శక్తి ఇరవై రెట్లు పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు. మిరియాల్లోని 'పైపరిన్' అనే పదార్థం పసుపులోని గుణాలను శరీరం పూర్తిగా గ్రహించేలా చేస్తుంది. అందుకే పసుపు వాడిన ప్రతిచోటా చిటికెడు మిరియాల పొడి వాడటం మన సంప్రదాయంలో భాగమైంది. జీర్ణ సమస్యలతో బాధపడేవారికి జీలకర్ర, సోంపు దివ్యౌషధాలుగా పనిచేస్తాయి. భోజనం తర్వాత వీటిని తీసుకోవడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇవి జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరిచి, ఆహారం తేలికగా అరిగేలా చేస్తాయి. ఇక మెంతులు రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. వీటిలోని పీచుపదార్థం చక్కెర నెమ్మదిగా విడుదలయ్యేలా చేసి మధుమేహాన్ని నియంత్రిస్తుంది. అలాగే, ధనియాలు శరీరంలోని కొవ్వు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి తోడ్పడతాయి. ఆవాలను నూరినప్పుడు విడుదలయ్యే ఎంజైమ్‌లు క్యాన్సర్ నిరోధక గుణాలను ఉత్తేజపరుస్తాయని సైన్స్ చెబుతోంది. ఈ ప్రయోజనాలన్నీ పొందడానికి ప్రత్యేకంగా సప్లిమెంట్లు వాడాల్సిన అవసరం లేదని, ఈ దినుసులు రోజూ వంటల్లో అర చెంచా నుంచి ఒక చెంచా మోతాదులో వాడితే సరిపోతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు. మన పూర్వీకులు అందించిన ఈ ఆరోగ్య వారసత్వాన్ని కొనసాగించడం ద్వారా నిత్యం ఆరోగ్యంగా ఉండవచ్చని వారు సూచిస్తున్నారు.

## సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ: సీఎం చంద్రబాబు

ఆదాయం కాదు, ఆరోగ్యమే ముఖ్యం: ఏపీ కొత్త బార్ పాలసీపై సీఎం చంద్రబాబు
ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యానికే ప్రాధాన్యం
పేదల కుటుంబాలు నష్టపోకుండా చూడాలన్న సీఎం
గీత కార్మికులకు బార్లలో 10 శాతం రిజర్వేషన్
లాటరీ పద్ధతి ద్వారా బార్ లైసెన్సుల కేటాయింపు
సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా నాటుసారా నిర్మూలన లక్ష్యం



అమరావతి: మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని.. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒళ్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. సోమవారం నాడు సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై సమీక్ష చేపట్టారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే ప్రతిపాదన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు. పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల ఇక్కడి వాళ్లు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు

# ఆదోని హైస్కూల్లో 'నో అడ్మిషన్' బోర్డు చూసి చాలా ఆనందించాను

మంత్రి నారా లోకేశ్

ఆదోని ప్రభుత్వ స్కూల్లో 'నో అడ్మిషన్ల' బోర్డు ఏర్పాటు
ఈ ఏడాది 400 మందికి పైగా కొత్తగా చేరిక
మొత్తం 1,725కి చేరిన విద్యార్థుల సంఖ్య
స్కూల్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన మంత్రి నారా లోకేశ్
ప్రభుత్వ విద్యపై పెరిగిన నమ్మకానికి ఇదే నిదర్శనమన్న మంత్రి
ప్రతి స్కూల్లోనూ ఇదే పరిస్థితి రావాలని ఆకాంక్ష






ప్రభుత్వ పాఠశాలలు అంటే ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి నుంచి, ఇప్పుడు సీట్లు దొరకని స్థాయికి చేరుతున్నాయి. దీనికి నిదర్శనంగా నిలుస్తోంది ఆదోనిలోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్. ఈ పాఠశాలలో ప్రవేశాలు పూర్తవడంతో ఏకంగా 'నో అడ్మిషన్' అంటూ బోర్డు పెట్టడం పట్ల రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, ఆదోని నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో ఈ విద్యా సంవత్సరంలో రికార్డు స్థాయిలో విద్యార్థులు చేరారు. ఇప్పటికే పాఠశాల సామర్థ్యం మేరకు 1,725 మంది విద్యార్థులు ఉండగా, ఈ ఒక్క ఏడాదే అన్ని తరగతుల్లో కలిపి 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరారు. దీంతో ఇకపై కొత్త అడ్మిషన్లు తీసుకునే అవకాశం లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం 'నో అడ్మిషన్' బోర్డును ప్రదర్శించింది. ఈ విషయంపై స్పందించిన మంత్రి నారా లోకేశ్, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి ఆదోని పాఠశాలే ఒక చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. "నో అడ్మిషన్ బోర్డు చూసి చాలా ఆనందించాను. అడ్మిషన్లు ముగిశాయని చెబుతున్నా, 'మా ఒక్క పిల్లాడినైనా చేర్చుకోండి సార్' అని తల్లిదండ్రులు బతిమాలుతున్నారని ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ చెప్పడం ప్రభుత్వ విద్యకు దక్కిన గౌరవం" అని లోకేశ్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్‌తో పాటు, ఉపాధ్యాయులు, సిబ్బందికి మంత్రి లోకేశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలోనూ ఇలాంటి బోర్డులు కనిపించాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కలిగించిన ఉపాధ్యాయులే 'ఏపీ మోడల్ ఎడ్యుకేషన్'ను తీర్చిదిద్దే నిజమైన రథసారథులు అని మంత్రి లోకేశ్ కొనియాడారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



ఆత్మకూరు/నంద్యాల, ఆగస్టు 04 :- ప్రకృతి సేద్యం ద్వారా పండించే పంటల తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో ఘన జీవామృతం ద్వారా ఉత్పత్తి చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఎటువంటి రసాయనాలను, పురుగుమందులు ఉపయోగించకుండా భూమిని, నీటిని సంరక్షిస్తూ, పర్యావరణానికి హాని చేయని ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట ఉత్పత్తులను పండించడం ద్వారా ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. వీటి పెంపకం ద్వారా ఎరువులు, పురుగుమందులపై పెట్టే ఖర్చు తగ్గుతుందన్నారు. అంతేకాకుండా నేల ఆరోగ్యం మెరుగుపడి, అధిక దిగుబడి వస్తుందన్నారు. వీటి పెంపకానికి నీటి వినియోగం తక్కువగా ఉపయోగించడం ద్వారా నీటి వనరులు సంరక్షించబడతాయన్నారు. ఈ రసాయనాలు లేని పంటలు, మెరుగైన ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందన్నారు. అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాను ప్లాస్టిక్ రహితంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. అందుకు కూరగాయలు విక్రయించే విక్రయ దారులు ప్లాస్టిక్ కవర్లను వినియోగించకుండా ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నెలరోజులపాటు సమయం ఇచ్చిందన్నారు. గడువు ముగిసిన తర్వాత కూడా ప్లాస్టిక్ ను వినియోగిస్తే జరిమానా విధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసిన కూరగాయలు, ఘన జీవామృతాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా రూ.200/- చెల్లించి కొనుగోలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక తదితరులు ఉన్నారు.

## బాధ్యతాయుతంగా అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

**జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్**



నంద్యాల, ఆగస్టు 4: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను బాధ్యతాయుతంగా.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. నంద్యాల కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాలులో... సోమవారం జేసీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారునికి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. అనంతరం డిఆర్ఓ రాము నాయక్ తో కలిసి జేసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఇందులో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం రేషన్ కార్డులు ఇంటి పట్టాల మంజూరు పెన్షన్ మంజూరు తదితర సమస్యలపై దాదాపు 289 విన్నతులను సమర్పించారు. వీటన్నిటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జెసి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### నులిపురుగుల నివారణ ద్వారా

## చిన్నారులకు పరిపూర్ణ ఆరోగ్యం



ఆత్మకూరు/ నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు, 04 :- నులిపురుగుల నివారణ కోసం చిన్నారులకు ఇచ్చే ఒక్క అల్బెండజోల్ మాత్ర వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా వైద్య, అనుబంధ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు డివిజన్ కేంద్రంలోని నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 12వ తేదీన జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించడం జరుగతుందన్నారు. ఇందులో భాగంగా ఈ మాత్రలను అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు (ప్రభుత్వ మరియు ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న చిన్నారులు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు (అల్బెండజోల్) అందజేయాలన్నారు. 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ ఆగస్టు 12వ తేది పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 20వ తేదిన మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. మండల కేంద్రాలకు పంపిణీ చేసిన అల్బెండజోల్ మాత్రలను ఎంపిడిఓల ఆధ్వర్యంలో అన్ని పాఠశాలకు, పిహెచ్సి కేంద్రాలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 5, 6 తేదీలలో జిల్లాలో ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ పర్యటన

చిత్తూరు, ఆగస్టు 4: ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ ఆగస్టు 5, 6 తేదీలలో జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటన తెలిపారు. ఏపీ స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ ఈ నెల 5, 6 తేదీలలో తన పర్యటనలో భాగంగా చిత్తూరు జిల్లాలోని ఎఫ్ పి షాపులు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టలను తనిఖీ చేయనున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెవెన్యూ, సర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

### నీడ్ బేస్డ్, డిస్క్రెన్సి సర్వే వేగవంతంగా పూర్తి చేయండి



ఆత్మకూరు/ నంద్యాల, ఆగస్టు 04 :- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎక్కువ శాతం రెవెన్యూ, సర్వే అర్జీలే వస్తాయని వాటిని పగడ్బందీగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ద్వారా ప్రజల అర్జీలను జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చే అర్జీలను తప్పనిసరిగా నాణ్యతతో పరిష్కరిస్తారన్న నమ్మకం అర్జీదారులకు కల్పించేలా వాటి పరిష్కరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కేస్ బై కేస్ అర్జీలను నివృత్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులకు సంబంధించి ఎక్కువ శాతం బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల (రూరల్), రుద్రవరం, బనగానపల్లి, కొత్తపల్లి, జూపాడు బంగ్లా మండలాల్లో ఎక్కువ శాతం ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీడ్ బేస్డ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని అందులో చాగలమర్రి, ఆత్మకూరు, ప్యాపిలి, గడివేముల, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, డోన్ మండలాల్లో తక్కువ శాతం పురోగతి సాధించారని అందుకు ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించి మంగళవారం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా డిస్క్రిపెన్సి సర్వే ని కూడా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న మార్గదర్శి కుటుంబాలను కూడా త్వరితగతిన నమోదు చేసేలా చూడాలన్నారు. అదే విధంగా వాట్సాప్ గవర్నర్స్, మనమిత్ర పై ప్రజలకు అవగాహన కల్పించేలా గ్రామ, మండల, నియోజకవర్గాల్లో అవగాహన కల్పించేలా ర్యాలీ నిర్వహించేలా చూడాలన్నారు. అనంతరం ప్రజల నుంచి కలెక్టర్, ఆర్డీఓ దరఖాస్తులను స్వీకరించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని దరఖాస్తులు

1) ఆత్మకూరు మండల, పాములపాడు గ్రామానికి చెందిన వాస్తవ్యులు తనకున్న రెండు ఎకరాల ఎనభై సెంట్ల భూమిని శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ కోసమని ప్రభుత్వ భూమిగా ఆన్లైన్ లో నమోదు చేశారని తెలిపారు. సదరు భూమి పరిశీలించి పట్టా భూమిగా మార్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. 2) బండి ఆత్మకూరు మండలం బోధనం గ్రామానికి చెందిన వాస్తవ్యులు తనకున్న భూమి ఆర్ఓఆర్ క్రింద నోటీసులు ఇవ్వడం జరిగిందని, స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండనే తన పేరును ఆన్లైన్ నుండి తొలగించారని కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు. 3) కొత్తపల్లి మండలం, పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన 39 ఎస్సీ కుటుంబాలు వారికి చెందిన భూములు వివిధ కారణాల వల్ల ఆన్లైన్ లో డిస్ప్యూట్ అని నమోదు చేయడం జరిగిందని, ఈ కారణం వల్ల ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక లబ్ధి అందడం లేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

కార్వేటినగరం/చిత్తూరు జిల్లా, ఆగస్టు,4: రాష్ట్రంలో త్వరలో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిర్మించడానికి రూ. 194 కోట్లు నిధులు మంజూరు చేసి, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో నిర్మాణం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జీడి నెల్లూరు నియోజకవర్గం కార్వేటి నగరం మండలం పసలవాని మిట్ట ఆరిమేని గంగమ్మ దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం, పాల్గొన్నారు, అనంతరం అలత్తూరు గ్రామపంచాయతీ ఈడిగపల్లి గ్రామం, విలేజ్ హెల్త్ క్లినిక్ 20.80 లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రభుత్వ విప్ మరియు జిడి నెల్లూరు ఎం ఎల్ ఏ వి. ఎం థామస్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఇంటింటికి వైద్య సేవలు అందించడంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ 2017 సంవత్సరంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల ఏర్పాటు కు శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి విలేజ్ హెల్త్ క్లినిక్ లో గల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశాలు ఇంటింటి పరిశీలనకు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మెడికల్ ఆఫీసర్ వద్దకు అవసరమైతే సిహెచ్ సి కి తీసుకెళ్లి వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ద్వారా 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు 105 రకాల మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 18 సంవత్సరాల పై బడిన స్త్రీ, పురుషులకు ఎన్సీడీ 3.0 సర్వే ద్వారా హైపర్ టెన్షన్, డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ ఇలాంటి జబ్బులను గుర్తించి ప్రాథమిక దశలోనే వైద్యం అందించి ప్రాణులు కాపాడే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్టెమి కార్యక్రమం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో గుండె సమస్యలతో ఆసుపత్రికి చేరుకున్న వారికి రూ.45 వేల విలువ గల ఇంజక్షన్ ను ప్రభుత్వం ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా గుండె సమస్యతో అత్యవసర పరిస్థితులో ఆసుపత్రికి చేరుకున్న 3,200 మందిలో 3,918 మంది ప్రాణాలను రక్షించగలిగామని తెలిపారు. రాష్ట్రానికి 10,032 విలేజ్ హెల్త్ క్లినిక్ లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి అవసరమైన ఆర్థిక సహాయం ను 14, 15 ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి కేటాయించగా, గత ప్రభుత్వం ఆ నిధులను దారి మళ్లించి, ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులతో కేవలం 3,000 విలేజ్ హెల్త్ క్లినికల్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎం ఎచ్ ఓ సుధారాణి, సి హెచ్ ఓ ఆర్ రేష్మి, రాజేశ్వరి, గౌరీ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్యం

### ఆస్పత్రి అభివృద్ధి చేయడానికి దాతలు ముందుకు రావాలి

పాలసముద్రం/చిత్తూరు జిల్లా, ఆగస్టు 4: రాష్ట్రంలో కార్పొరేట్ ఆసుపత్రులు దీటుగా ప్రభుత్వ వైద్య సేవలు పేదలకు అందించాలని, ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతూ ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ తెలిపారు. సోమవారం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యేతోకలిసిమంత్రివర్యులు పాల్గొన్నారు, పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు అనంతరంభారతదేశంలోని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలలో ఒకటైన హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ (హెచ్సిసిబి), ఆంధ్రప్రదేశ్లోని చిత్తూరులో తమ సమగ్ర సీఎస్ఆర్ కార్యక్రమం ప్రాజెక్ట్ షైన్ కింద హెచ్సిసిబి కార్యక్రమాలలో భాగంగా వర్చువల్ విధానంలో మంత్రివర్యులు చేతుల మీదుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చౌడేపల్లె, శాంతిపురం, తవణంపల్లె, పాలసముద్రం, బుగ్గ అగ్రహారం మరియు బైరెడ్డిపల్లె గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది.

పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి ఆవరణలో జరిగిన సమావేశంనందు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమంత్రివర్యులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే థామస్, కోకో కోలా కంపెనీ ప్రతినిధిహిమాన్షు ప్రియదర్శన్, శివారెడ్డి, ఆర్డీఓ అనుపమ, డాక్టర్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో 15 ఆర్థిక సంఘం నిధులతో 3500 విలేజ్ లెవెల్ హెల్త్ క్లినిక్లు పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు సుమారు1095 కోట్ల రూపాయలు నిధులు పనులు చేపట్టడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు త్వరలో టెండర్ పక్రియ పూర్తి చేసి నిర్మాణం పనులు వేగవంత చేయడం జరుగుతుందని తెలిపారు

ఆంధ్రప్రదేశ్లో సమాజ అభివృద్ధికి పూర్తి నిబద్ధతను చూపుతున్న హిందూస్తాన్ కోకా-కోలా బేవరేజెస్ను నేను అభినందిస్తున్నాను. ఆరోగ్య సంరక్షణ సదుపాయాల లభ్యత , పారిశుధ్యం , నైపుణ్య అభివృద్ధి వంటి కీలకమైన రంగాలపై వారి దృష్టి నేరుగా స్వావలంబన ఆంధ్రప్రదేశ్ అనే మా ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుంది. వారి కార్యక్రమాలు గ్రామీణ ఆరోగ్యం, మహిళా సాధికారత , పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంకు అనుగుణంగా ఉన్నాయి . మా ప్రజారోగ్య కేంద్రాలను (పిహెచ్ సి ) ఆధునీకరించటం , స్వచ్ఛమైన తాగునీటిని పొందడం , స్వయం సహాయక బృందాలకు చురుకుగా మద్దతు ఇవ్వడం ద్వారా, హెచ్సిసిబి మన ప్రజల శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. ఇటువంటిబలమైనభాగస్వామ్యాలు మన ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రభావవంతమైన , దీర్ఘకాలిక ప్రయోజనాలను అందించడం జరుగుతుందని తెలిపారు, నా నియోజకవర్గంలో ధర్మవరంలో సుమారు 20 పాఠశాలలో వీరి సహకారంతో ఆర్ఓ ప్లాంట్ లు నిర్మించడం జరిగిందని తెలిపారుప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 100 మందులు ఉన్నాయని తెలిపారు, త్వరలో కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భవన నిర్మాణం పనులు భూ పూజకు శ్రీకరం చుట్టడం జరుగుతుందని తెలిపారు,108,104, గత ప్రభుత్వం నిర్వీరామం చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం,108,104 వాహనాలను పటిష్టం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుచున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని 108 వాహనాలు సిఎంసి ఆసుపత్రి నందు ప్రవేశించుటకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి, అలాగే ఎన్టీఆర్ వైద్య సేవలు కూడా వేలూరు లోని సీఎం ఆసుపత్రి నందు అనుమతి కొరకు క్యాబినెట్ దృష్టికి తీసుకుని పోయి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు, రాబోయే రోజులలో నియోజకవర్గంలో అనేక పరిశ్రమలు రావడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే మానవ వనరుల శాఖామంత్రి లోకేష్ గారు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం మోహన్ కృష్ణ, శివారెడ్డి, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు



గిద్దలూరు/ప్రకాశం జిల్లా, ఆగస్ట్ 4 : జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో స్కామ్ల కోసమే స్కీమ్లు పెట్టారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మద్యం విషయంలో జగన్ ప్రభుత్వం భారీ స్కామ్కు పాల్పడిందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టి స్వార్థపూరిత రాజకీయాలు చేశారని ఆక్షేపించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం నాడు మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాలవీరాంజనేయస్వామిలు పర్యటించారు. ముందుగా రూ.1.33 కోట్లతో కంబంలో, రూ.70 లక్షలతో కందులాపురంలో, రూ.40 లక్షలతో హజరత్ గూడెంలో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అనంతరం బెస్తవారిపేటలో రూ.1.83 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత కొమరోలు కనినపల్లిలో రూ.3.60 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ సబ్ స్టేషన్ కు సహచర మంత్రి డీబీవీ స్వామితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాచర్ల మేడంవారి పల్లెలో రూ.3.90 కోట్లతో నిర్మించిన 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రులిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే వందల కోట్ల రూపాయిలతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో వేల కిలోమీటర్ల మేర రోడ్ల మరమత్తులతో పాటు నూతన రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. అదే విధంగా పేదల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామని వెల్లడించారు. రూ.33 వేల కోట్లను పింఛన్ల పంపిణీ కోసమే వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా రూ.10వేల కోట్లను తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరే ఆగస్టు 1 నాడు లక్షకు పైగా స్పౌజ్ పెన్షన్లను అందించామని తెలిపారు. అదే విధంగా యర్రగొండపాలెంలో రూ.66 కోట్లతో 220 కేవీ సబ్ స్టేషన్ ను నిర్మిస్తున్నామని చెప్పారు.

వైసీపీ నేతలు కళ్లున్నా చూడలేని బుద్ధి హీనులు...

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నీ ఒక్కక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టి ఇసుక అక్రమ రవాణా చేశారని, కూటమి ఏర్పడిన తరువాత గుండ్లకమ్మకు గేట్లు బిగించి రైతులకు నీటిని ఇవ్వడమే కాకుండా చేప పిల్లలను వదలడం ద్వారా చేపలు పట్టే వారికి జీవనోపాధి కల్పించామని వెల్లడించారు. అదే విధంగా గుండ్లకమ్మ, వెలిగొండ ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. చెప్పిన విధంగా రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ పథకాన్నీ అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. నేతన్నల చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. నేతన్నల ఉచిత విద్యుత్ పథకం కోసం కూటమి ప్రభుత్వం రూ.125 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్న వైసీపీ నేతలు కళ్లున్నా చూడలేని బుద్ధి హీనులని విమర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అశోక్ రెడ్డి, కందుల నారాయణ రెడ్డి, ఉగ్రనరసింహా రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్ఛార్జ్ ఎరిక్షన్ బాబు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.